


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

శుక్రవారం, 23 మే 2025

పేజీలు 12




**ఎస్పీని కోరిన మేయర్, డిప్యూటీ మేయర్**

**పరాకాష్టకు చేరిన టీడీపీ నేతల దౌర్జన్యాలు**

**ప్రజలే తగిన బుద్ధి చెబుతారు**

**-మేయర్ మహమ్మద్ వసీం**

## మేయర్ ఛాంబర్‌లో దౌర్జన్యంగా

# ప్రవేశించిన వారిపై చర్యలు తీసుకోండి..

అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో అక్రమంగా ప్రవేశించిన టీడీపీ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య డిమాండ్ చేశారు.

మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య వైసీపీ నేతలతో కలిసి గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంకు వెళ్లి ఎస్పీ జగదీష్ ను కలిసి మేయర్ ఛాంబర్ ఘటనను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. తాను పరిశీలిస్తానని అడిషనల్ ఎస్పీకి పిర్యాదు చేయాలని ఎస్పీ సూచించడంతో అడిషనల్ ఎస్పీ రమణ మూర్తికి కలిసి టీడీపీ నేతలు లక్ష్మీనరసింహ,సరిపుటి శ్రీకాంత్,నారాయణ స్వామి,నాగార్జున తదితరులపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వైసీపీ ప్రభుత్వం కంటే రెట్టింపు సంక్షేమ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని అమలు చేయకుండా దాడులు,దౌర్జన్యాలు, అక్రమ కేసులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కూటమి పాలనలో టీడీపీ నేతలు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారన్నారు. తాను ఛాంబర్ లో లేని సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలు ఏర్పాటు చేయడం టీడీపీ నేతల దౌర్జన్యాలు పరాకాష్టకు నిదర్శనమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఫోటో నా ఛాంబర్‌లో పెట్టాలి అనుకుం టే కమిషనర్ ద్వారా ఏర్పాటు చేయాలని, అలా కాకుండా

02



## చెరువులకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టండి..

### జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో ఉన్న చిన్న నీటిపారుదల చెరువులకు సంబంధించి మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టేందుకు ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో మైనర్ ఇరిగేషన్, భూగర్భ జలశాఖ తదితర అధికారులతో రిపేర్,రేనోవేషన్, రిస్టోరేషన్, (ఆర్ఆర్ఆర్) స్కీం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2022 లో ఆర్ఆర్ స్కీంను ప్రవేశపెట్టడం జరిగిందని, ఇందులో చిన్న నీటి పారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలో 1186 చిన్న పెద్ద చెరువులు ఉన్నాయని, సుమారు 83,486 ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు గణాంక వివరాలు ఉన్నందున,



## పార్టీ జెండా మోసిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు..

### ఇది మీరిచ్చిన విజయం.. మీ కోసమే పని చేస్తాను...

**పరిటాల రవి స్ఫూర్తితో స్థానిక సంస్థల్ని ఏకగ్రీవం చేసుకుందాం..**

**మినీ మహానాడు వేదికగా ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు...**

**రామగిరి మేజర్ న్యూస్:** జెండా మోసి.. పార్టీ కోసం కష్టపడ్డ ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరగదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమం రామగిరి మండలం నసనకోట తిరుమల దేవర దేవస్థానం వద్ద ఒక పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప, అబ్జర్వర్ కృష్ణమ్మ, నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, వివిధ విభాగాల నాయకులు, వేలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా తిరుమల దేవర, ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత

మిగతా 04



## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దంపతులు**

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని మురిడి ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయదుర్గం శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు దంపతులు ఆలయంలో ప్రత్యేక, విశేషమైన పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు పూలమాలతో ఎమ్మెల్యే దంపతులను సత్కరించారు..

మిగతా 2లో




**ప్రభుత్వం మెడికల్ కళాశాల హాస్టల్‌లో నిధుల అవకతవకలు వాస్తవమేనంటూ ఫిర్యాదు**

**మరిన్ని వ్యవహారాలు బయటికి వస్తాయని అనుమానం**

# ఎట్టకేలకు ఫిర్యాదు చేశారు..

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని హాస్టల్ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారినా నేపథ్యంలో చిట్టచివరగా టూ టౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్ కు ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గురువారం ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని హాస్టల్లో పెద్ద మొత్తంలో నగదు లావాదేవీల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని ఇందులో కీలకంగా వ్యవహరించిన అకౌంటెంట్ నిధులను పూర్తిగా దారి మళ్లించి తన వ్యక్తిగత ఖాతాలోకి వేసుకోందని తీవ్రమైన ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో గత 20 రోజుల నుంచి ఈ వ్యవహారం అత్యంత చర్చనీయాంశంగా మారింది. ఇందులో ముందు నుంచి ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ చర్యలు తీసుకునేందుకు వెనుకడుగు వేస్తున్న నేపథ్యంలో ఈ వ్యవహారంలో అనేకమంది చేతులు ఉన్నాయని దీంతో కళాశాల వ్యవహారం తీవ్ర దుమారంగా మారుతుందని భావించి

మిగతా 3లో

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో మురడి ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, నాయకులు చన్న వీర, నాగయ్య, పరమేష్, ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు వద్దు, ఆరోగ్యమే ముద్దు

### జిల్లా సమన్వయకర్త విజయభారతి



కుందుర్పి, మేజర్ న్యూస్ : కులమతాలతో సంబంధం లేకుండా ప్రజలందరూ బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య శాఖ జిల్లా సమన్వయకర్త విజయలక్ష్మి పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యాధికారి సోమేశ్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లో గురువారం బాల్య వివాహాలు వాటి అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా అధికారి విజయకుమారి, డాక్టర్ సోమేష్ కుమార్ లు మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో అనేకచోట్ల బాల్యవివాహాలు జరుగుతున్నాయని బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే అనర్థాలతో పాటు బాల్యవివాహాలు జరిగేందుకు సహకరించే వారికి చట్టరీత్యా జరిగే నష్టాన్ని తెలియజేశారు. లింగ నిర్ధారణ చట్టనిత్య నేరం అనిఆడబిడ్డఐన మగబిడ్డ ఐన బేబీ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారి ముంతాజ్ బేగం, శశికల ఏఎన్ఎం సుధాలక్ష్మి పలువురు మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని వన్నేదొడ్డి గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారి పై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వేంకటేశ్వర్లు 35 వ్యక్తి మృతి చెందారు. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం రాచర్ల గ్రామానికి చెందిన వేంకటేశ్వర్లు పని నిమిత్తం గుత్తి కి వచ్చి పని ముగించుకొని స్వగ్రామం వేళ్తుండగా ద్వీచక్ర వాహనం అదుపు తప్పి క్రింద పడటంతో తలకు దేబ్బ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన తెలుసుకున్న పోలీసులు సౌఘటన స్థలం పరిశీలించి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎండియూ వ్యవస్థ రద్దును స్వాగతిస్తున్నాం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఎండియూ ల ద్వారా ఇంటింటికి రేషన్ ఇచ్చే విధానాన్ని రద్దు చేస్తూ నిర్ణయం ప్రకటిం చడాన్ని స్వాగతిస్తున్నామని మండల రేషన్ డీలర్లు ఎం రాజు, చాబాల ఈశ్వరయ్య, ఉట్టి రామాంజ నేయులు, పెద్దకోట్ల శ్రీనివాసులు కురుబ రమేష్ తెలిపారు. ఎండీయూ వ్యవస్థను రద్దు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం మండల రేషన్ డీలర్లు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా డీలర్లు స్థానిక గడియార స్తంభం వద్ద సీఎం చంద్రబాబు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. జూన్ ఒకటో తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాల పంపిణీ చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించడం శుభపరిణామం అని ఆయనకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో రేషన్ దుకాణాల ద్వారా ప్రతినెల 1 నుంచి 15వ తేదీ వరకు నిత్యావసరాలను ప్రజలకు అందించామని, వైకాపా ప్రభుత్వం కొత్తగా ఎండీయూల వ్యవస్థను తీసుకొచ్చి ఇంటింటికి నిత్యావసరాల పంపిణీ చేస్తామని లబ్ధిదారులు, డీలర్లను ఇబ్బందులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటికి నిత్యావసరాలు చేరు స్తామని ఎక్కడో ఇచ్చి వెళ్లిపోయే వారని గుర్తు చేశారు. దీంతో ఎంతో మంది నిరుపేద లబ్ధిదారులు నిత్యావసరాలు అందక తీవ్రమైన కష్టాలు ఎదుర్కొన్నట్లు వాపోయారు. వచ్చే నెల జూన్ ఒకటో తేదీ నుంచి లబ్ధిదా రులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రేషన్ దుకాణాల ద్వారా రేషన్ సరుకులను అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## మేయర్ ఛాంబర్‌లో దౌర్జన్యంగా ప్రవేశించిన వారిపై చర్యలు తీసుకోండి

▸▸ మొదటి పేజీ తరువాయి

దౌర్జన్యంగా తన ఛాంబర్ తాళాలను అటెండర్ ను బెదిరించి లాక్కుని వెళ్లి తన చైర్ ను త్రోసివేసి, తన టేబుల్ పై ఉన్న ఫైల్స్ విసిరేసి, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఫోటోలను ఏర్పాటు చేసిన తీరును ఖండిస్తున్నామన్నారు.రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తోందో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందో ప్రజలంతా గమనించాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అక్రమ కేసులు దౌర్జన్యాలు అధికమయ్యాయని,మేయర్ ఛాంబర్ కే రక్షణ లేనపుడు సామాన్య ప్రజలకు ఇక రక్షణ ఎక్కడ ఉంటుందని ఆయన ప్రశ్నించారు. అదికారంలో ఉన్నాం ఏమి చేసినా చెల్లుతుంది అని భావిస్తే ప్రజలు అన్ని చూస్తుంటారని ప్రజలే మీకు బుద్ధిచెపుతారని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు మేయర్ గా అవకాశం కల్పించాలని భావించి తనను నియమిస్తే తనను అవమానించేలా టీడీపీ నేతలు వ్యవహరించిన తీరు ముస్లింల పట్ల మీకున్న చిన్నచూపు కాదా అని ప్రశ్నించారు. అదే విధంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో సైతం జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఛాంబర్ లో సైతం టీడీపీ ప్రజాప్రతినిధులు సిఈఓతో మీడియా సమక్షంలోనే దురుసుగా ప్రవర్తించారని ఇక నాలుగు గోడల మధ్య అధికారులతో వీరి వ్యవహార శైలి ఏ విధంగా ప్రజలు గమనించాలన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు 4.0 అని చెపుతున్నారని,మీ నేతల వ్యవహార శైలిని గమనించి వారిని సరిచేయడం పై దృష్టి సారించాలని సూచించారు. టీడీపీ నేతల దౌర్జన్యాలపై చట్టపరంగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు.డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ క్యాబినెట్ ర్యాంక్ జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఛాంబర్,మేయర్ మహమ్మద్ వసీం



ఛాంబర్ లలో టీడీపీ నేతల వ్యవహరించిన తీరు వారి అధికార దుర్వినియోగంకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. టీడీపీ నేతల తీరును నిరసిస్తూ క్రమశిక్షణ కలిగిన పార్టీ నేతలుగా చట్ట ప్రకారం తమ పోరాటం కొనసాగిస్తామని ఆమె పేర్కొన్నారు. ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెన్నోబిలేశు మాట్లాడుతూ జిల్లా పరిషత్ కార్యాలయంలో టీడీపీ ప్రజాప్రతినిధులు జగనన్న ఫోటో చూసి వీధి రౌడీలలాగా,పశువుల కాపరులు కంటే దిగజారి అధికారులతో వ్యవహరించారని ఘాటుగా విమర్శించారు.ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని,మీడియా పబ్లిసిటీ కోసం,నారా లోకేష్ దృష్టిలో పడేందుకు జెడ్పి ఛాంబర్ లో టీడీపీ ఎమ్మెల్యే లు వ్యవహరించారని ఆరోపించారు.

అదే విధంగా నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో అక్రమంగా ప్రవేశించి సీఎం చంద్రబాబు నాయుడు ఫోటోలు ఏర్పాటు చేయడం ఏమి సంప్రదాయం అని ప్రశ్నించారు.ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే తాము కూడా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైపుల్లా బేగ్,కమల్ భూషణ్, ఇషాక్, శ్రీనివాసులు, జిల్లా వక్స్ బోర్డ్ అధ్యక్షులు కాగజ్ ఘర్ రిజ్వాన్, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు,నాయకులు దాదు,కాకర్ల శీనా,దాదా ఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టండి..

▸▸ మొదటి పేజీ తరువాయి

ముందుగా జిల్లాలో మరమత్తు పునరుద్ధరణ చేయాల్సిన ట్యాంకులను గుర్తించి ఎకరాకు ఎంతవరకు అవసరమో ప్రభుత్వ నిబంధనల మేరకు ఖర్చు చేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ స్కీం ద్వారా రాష్ట్ర నిధుల నుండి 40%, కేంద్రం నుండి 60 శాతం నిధులు మంజూరు అవుతాయన్నారు. ఇదివరకే జిల్లావ్యాప్తంగా మొదటి విడతలో గుర్తించిన 239 చెరువులకు సంబంధించి ట్యాంకుల మరమ్మత్తులు, పునరుద్ధరణ పనుల కొరకు ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ పలు విషయాలపై చర్చించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లుగా వారు తెలిపారు. దీంతో మృతదేహాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచినట్లు వెల్లడించారు. వారి కుటుంబ సభ్యులు సంబంధీకులు తగిన ఆధారాలతో వస్తే మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందన్నారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అతని వయస్సు 50 నుంచి 60 ఏళ్ల లోపు ఉంటుందన్నారు.

## ప్రశాంత జీవనాన్ని కొనసాగించాలి



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండలంలోని దిమ్మగుడి చిత్రచేడు గ్రామాల్లో గురువారం ఎస్సై ఆంజనేయులు పర్యటించి గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ ప్రజలందరూ ఐక్యమత్యంతో ఉండి ప్రశాంత జీవనాన్ని కొనసాగించి ఎలాంటి గొడవలు వెళ్లకుండా ఉండాలన్నారు ఎవరైనా గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే పేకాట మట్కా వంటి అసాంఘిక కార్యకలపాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఆంజనేయులు తెలియజేశారు

## రోడ్డెక్కిన మురుగునీరు... అవస్థలు పడుతున్న స్థానికులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఈశ్వరమ్మ దేవాలయం వద్ద మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగునీరు ముందుకు సాగడం లేదు. దీంతో వర్షాలు కురిసిన ప్రతిసారి మురుగునీరు ముందుకు సాగక రోడ్లపైకి, చుట్టుపక్క ఇళ్లల్లోకి, వ్యాపార సముదాయంలోకి చేరిపోవడంతో అక్కడ దుర్వాసన వెదజల్లుతోంది. అక్కడ వ్యర్థాలు కుప్పలు తిప్పులుగా పేరుకుపోవడంతో ఆ ప్రాంతమంతా మూగజీవాలకు ఆవాసాలుగా దర్శనమిస్తున్నాయి. మురుగునీరు ప్రధాన కాలువ నుంచి రోడ్డుమీద ప్రవహించడంతో అటుగా కళాశాలకు వెళ్లే విద్యార్థులు, స్థానిక కాలనీవాసులు తీవ్రమైన ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు. అక్కడ ఉన్న నాగుల కట్ట మురుగునీటితో నిండిపోవడంతో ఆ ప్రాంతమంతా అస్తవ్యస్తంగా తయారైంది. సంబంధిత అధికారులు స్పందించి అక్కడ అధ్వానంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని స్థానికులు కోరుతున్నారు. ఈ డ్రైనేజీ వ్యవస్థ ఇలాగే కొనసాగితే అక్కడ దోమల వ్యాప్తి చెంది విష జ్వరాలతో ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీయాణ్ణే రంగస్వామికి ప్రత్యేక పూజలు

### వివాహ వేడుకలలో పాల్గొన్న వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామం శ్రీ యేన్నే రంగస్వామి దేవాలయం నందు శ్రీ రంగ స్వామికి రాయదుర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెణికల్లు గ్రామ వాస్తవ్యులు లెట్ దేవన్న కుమారుడు చిన్న వన్నూరస్వామి భారతిల వివాహము యరగుంట గ్రామంలో వెలసిన శ్రీ యాణ్ణే రంగస్వామి దేవస్థానంలో గురువారం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో రాయదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి పాల్గొని నూతన వదువరులను ముందుగా శ్రీ యాన్నే రంగస్వామికి ప్రత్యేక పూజలు నూతన వధూవరులు సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి కేశవరెడ్డి నాగిరెడ్డి మారేరంపల్లి మారెన్న ఆలూరు చిక్కన్న. ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి హాళ్లి నాగరాజు ఎంద్రకాయల వంద్రప్ప రామిరెడ్డి ఎర్ర గుంట సర్పంచ్. జక్కల వడికి రమేష్ బెనేకల్లు భీమ్ రెడ్డి పూల చర్ల సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ఫిర్యాదు చేశారు..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆయన ఫిర్యాదు చేసేందుకు వెనుకాడారు. కానీ ఏకంగా విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు రాష్ట్ర డిఎంఈ కళాశాలకు చేరుకొని సమగ్ర విచారణ చేసిన నేపథ్యంలో ఆయన ఆదేశాలతో ఎట్టకేలకు ఫిర్యాదు చేశారు.

**ఈ వ్యవహారంలో అసలు దోషులు పట్టుబడేనా..**

ప్రభుత్వ మెడికల్ కళాశాల అంశానికి సంబంధించి తీవ్ర దుమారం రేపిన నేపథ్యంలో ప్రధానంగా దీనికి సూత్రధారిగా మారిన సదరు ఉద్యోగిని వ్యవహారంపై ముందు నుంచి అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఆమెను ముందు నుంచి నడిపిన అదృశ్యమైన శక్తి ఎవరనేది ప్రస్తుతం బయట పడుతుందా అనేది వేచి చూడాల్సి ఉంది. అయితే ఈ వ్యవహారంలో సదరు అకౌంటెంట్గా వ్యవహరించిన ఆమె మొత్తం తన వ్యక్తిగత ఖాతాలోకి జమ చేస్తుదని తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. ఆమె తన వ్యక్తిగత ఖాతా నుంచి మరో ఖాతాకు డబ్బులను మార్చినట్లుగా విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది. ఏకంగా తన వ్యక్తిగత ఖాతాలో 37 లక్షల 50 వేల రూపాయలను ఆమె జమ చేసిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక సాధారణ అకౌంటెంట్గా వ్యవహరించే సదరు ఆమెకు ఇంత పెద్ద మొత్తంలో నగదు ఎలా చేరిందని కనీస అనుమానం కూడా వ్యక్తపరచని స్థితిలో ఉన్నతాధికారులు ఉన్నారని తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఈ లోకమైన వ్యవహారం బయటపడుతుందా..**



ప్రభుత్వ మెడికల్ కళాశాల వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నేపథ్యంలో తనపై ఫిర్యాదు చేస్తే ఈ వ్యవహారంలో తలదూర్చిన వారి అందరి బాగోతాలను బయటపెడతానని ఆమె బహిరంగంగా వారిని హెచ్చరించింది. దీంతో ఈ వ్యవహారంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన సదరు వ్యక్తుల బండరం బయటపడుతుందా అనేది ప్రస్తుతం వేచి చూడాల్సి ఉంది. మెడికల్ కళాశాలలోని హాస్టల్లో విద్యను అభ్యసించి వారికి అత్యుత్తమమైన నాణ్యమైన భోజనాన్ని అందిస్తామని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని చెప్పిన వారు ఇలా వ్యవహరించడంతో ప్రభుత్వ మెడికల్ కళాశాల వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా చీత్కారానికి గురైంది. ఇందులో ప్రధాన అధికారుల పాత్ర ప్రధానంగా ఉండడంతో వారి వ్యవహారంపై సదరు వైద్యాధికారులు సైతం తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి దౌర్భాగ్యమైన వ్యవహారాలు ముందు ముందు జరగకుండా తగిన జాగ్రత్తలను రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## కూలీల సంఖ్యను పెంచండి.. లేదంటే చర్యలు తప్పవు

### కూడేరు ఎంపీడీవో కుళ్లాయ్ స్వామి స్వామి



**కూడేరు మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచండి, లేదంటే చర్యలు తప్పవని ఎంపీడీవో కార్యాలయము నందు గురువారం జరిగిన సమీక్షా సమావేశంలో ఉపాధి హామీ సిబ్బందిని ఎంపీడీవో కుల్లాయి స్వామి హెచ్చరించారు. ఈ సమీక్షలో భాగంగా మండలానికి ప్రతి దినము 2288 మంది వేతనదారులకు కల్పించవలసి ఉండగా 971 మందికి మాత్రమే పనులను కల్పించడం జరిగింది అని, ఈ సంఖ్యను పెంచాలని లేనియెడల సదరు సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని సిబ్బందికి హెచ్చరించారు, అదేవిధంగా ఫారం పాండ్ పనులకు అధిక ప్రాధన్యతను ఇవ్వాలని, హౌసింగ్ 90రోజుల పనిదినాలు పెంచాలని, సోక్ పిట్స్, పశువుల షేడ్ లు మరియు పశువుల నీటి తొట్టెల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోలేరయ్య , ఈసీ రాజేష్ కుమార్ , సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్స్ మరియు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# సాధారణ కాన్పులు పెంచాలి

### డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్



**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్సీ)లో సాధారణ కాన్పులు పెంచాలని డీసీ హెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్ వైద్యులకు సూచిం చారు. పట్టణంలోని సీహెచ్సీని గురువారం ఆకస్మికంగా సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్, ఏపీలను పరిశీలిం చారు. ఆసుపత్రిలో ప్రతి గర్భిణీకి సాధారణ, వీలైతే సిజేరియన్ కాన్పులు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అల్ట్రా సౌండ్ స్కానింగ్తో పాటు ఎన్నో పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే అవసమైన ఆపరేషన్లను ఉచితంగా చేస్తున్నార న్నారు. 24 గంటలు వైద్యులు అందుబాటు లో ఉన్నారన్నారు. కంటి, ఎముకల వైద్యులను నియమించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రోగులు ప్రతి ఒక్కరూ తమ ఆధార్, ఆరోగ్య శ్రీ కార్డుతో ఎన్టీఆర్ వైద్య సేవలో తమ వివరాలు నమోదు చేయించుకో వాలన్నారు. ఆ రోగికి కేటాయించిన నెంబర్ ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వాసుప త్రిలలో ఉచితంగా వైద్య సేవలందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి, వైద్యులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## 25న జరిగే శాంతి ర్యాలీని విజయవంతం చేద్దాం



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** ఆదివాసి ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న అంతరద్యాన్ని వెంటనే ఆపాలి. మధ్య భారతంలో శాంతిని నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే కాల్పులు విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని విజ్ఞప్తి చేస్తూ అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలో తహసిల్దార్ కి సిపిఎం మండల కార్యదర్శి దస్తగిరి నాయకత్వంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈనెల 25న అనంతపురంలో జరిగే శాంతి ర్యాలీ కరపత్రాలను కూడా మండలంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ ఆదివాసుల మీద జరుగుతున్న అణిచివేతలను, అన్యాయాలను కమ్యూనిస్టు పార్టీలుగా మనం ప్రశ్నించాలి. అదేవిధంగా ఆ ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కరపత్రల ఆవిష్కరణకు, మరియు తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ గారు ఎమ్మార్పీఎస్ నాయకులు భూపతి, జయరాం, విజయ్ ప్రజా కళామండలి, పుప్పాల శంకర్, చిరంజీవి, ఆదినారాయణ రెడ్డి, శ్రీరాములు, వెంకట రాముడు, రవీంద్రారెడ్డి తదితరులు ఈ కార్యక్రమానికి పాల్గొని జయప్రదం చేశారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం హను మాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువ జామున నుంచే స్వాముల వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. పామిడిలోని కోట ఆంజనేయస్వామి ఆలయంలో టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కమ్యూనిటీ నూతన భవనాల నిర్మాణంకు రూ. లక్ష విరాళం ఇవ్వడంతో ఆయనను ఆలయ కమిటీ ఘనం గా సత్కరించింది. పలు ఆలయాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆం జనేయస్వామి ఉత్సవ మూర్తి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లో కొలువుదీర్చి మేళ తాళాలతో ఘనంగా గ్రామోత్సవం చేపట్టారు.

### గోట్కూరు అహుడా లేఅవుట్ ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలం గోట్కూరు అహుడా లేఅవుట్ ను గురువారం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అహుడా లేఅవుట్ లో వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అనంతపురం రూరల్ పరిధిలోని రాచానపల్లి గ్రామం వద్ద అహుడా ఎంఐజి కొత్త లేఅవుట్ కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అహుడా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం రెండవ రోడ్డు చివర గల శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయము, శ్రీ వల్లి స్వామి ఆశ్రమము లో గురువారం ఉదయము హనుమాన్ జయంతి ఉత్సవము ఘనంగా, సాంప్రదాయబద్ధంగా జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన మహా గణపతి, కొల్హాపూర్ మహాలక్ష్మి, ఆంజనేయ స్వామి తదితర దేవతామూర్తులకు ప్రముఖ వేద పండితులు సుంకేసుల వినయ్ మహేష్ వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిదప కొండారెడ్డి తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు తొమ్మిది సార్లు ఆంజనేయ స్వామిని స్మరిస్తూ హనుమాన్ చాలీసా పారాయణము నిర్వహించారు. టిసి జయ చంద్రారెడ్డి, దేవనూరు సుందరం విజయకుమార్, పిదప కొండారెడ్డి, ఈ ఆనంద్ కుమార్, కిషోర్, శనగల నాగప్రసాద్, డి రామమూర్తి, తెలకపల్లి శ్రీనివాస శర్మ, కె వి ఎస్ చలపతి రెడ్డి, పిదప లత, సువర్ణ, మాధవి, ప్రవీణ్ కుమార్, సిరి వరం లలితమ్మ, నాగరత్నమ్మ, శివమ్మ తదితరులతోపాటు దాదాపు 200 మంది పైగా ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాద వినియోగము నిర్వహించారు.

## ఫారం పాండ్ల తనిఖీ

### - డ్వామా పిడి సలీం భాష



**కూడేరు మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూడేరు మండలం అరవకూరు పంచాయతీ నందు డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీం బాషా గురువారం సందర్శించి పరిశీలించాడు. ఫారం పాండు పనుల గురించి ఏపీఓ పోలేరయ్యను అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఫా రం పాడ్లు 66 గాను 4 పూర్తి అవ్వడం జరిగింది అని, 10 ఫారం పాండ్ లు పూర్తి అవుతున్నాయని తెలిపారు, మిగిలినవి కూడా తొందరలోనే పూర్తి చేస్తామని తెలిపారు, మండలంలో ఉపాధి కూలీల సంఖ్యను పెంచి మిగిలిన ఫారం పౌండులను త్వరిత గతిన పూర్తి చేయాలని డ్వామా మ పిడి సలీం భాష ఏపీఓ పోలేరయ్య కు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామపిడి సలీం భాష తో పాటు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..

**నీలం థియేటర్ సమీపంలో 2000 మందికి అన్నదానం...**

**ముఖ్యఅతిథిగా హాజరైన రాయలసీమ బలిజ మహా సంఘం యువజన అధ్యక్షులు తొండపునాటి రమేష్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నీలం థియేటర్ సమీపంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాదిలాగే ప్రత్యేకంగా విగ్రహం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు గురు ప్రసాద్, శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రాయలసీమ బలిజ మహా సంఘం యువజన జిల్లా అధ్యక్షులు తొండపునాటి రమేష్ రాయల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 2000 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో సుదర్శన్, మధు, వినోద్, రేవంత్, రుషివర్ధన్, వినయ్, సాయి, మోహన్, నంద తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో ఘనంగా శ్రీ హనుమజ్జయంతి వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బెలుగుప్ప, నక్కలపల్లి, ఎర్రగుడి, రమనేపల్లి తగ్గపర్తి దుద్దేకుంట, బూదిగుమ్మ ఆంజ నేయస్వామి, దేవా లయా లతో పాటు మండల వ్యాప్తంగా శ్రీ హనుమజ్జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు, దేవాలయాలలో శ్రీ హనుమంతరాయ స్వామి వారికి ఉదయం నుండి మహాగణపతి పూజ, మూల విరాట్ కు పంచామృత అభిషేకం, అలంకారం, హనుమాన్ చాలీసా పారాయణం, అష్టోత్తర శతనామ పూజ, కార్యక్రమాలను నిర్వహించి, మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాదాల అందించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులతో దేవాలయాలు కిటికీటి లాడయి దేవాలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి భజన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** మండలం లోని కోటకొండ మల్లేపల్లి తిమ్మాపురం తదితర గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. కోటకొండలో ఆలయ కమిటీ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలను ఘనంగా ఆచరించారు హనుమంతుని ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేపట్టారు. మల్లెంపల్లిలో హనుమంతుని రథాన్ని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించి పూజలు చేపట్టారు.

## కదిరిలో హనుమాన్ శోభాయాత్ర ర్యాలీ

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట




**కదిరి, మేజర్ న్యూస్:** హనుమాన్ జయంతి పురస్కరించుకుని గురువారం కదిరి పట్టణంలో ఆంజనేయ స్వామి ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగానే పట్టణం లోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద నుంచి హనుమాన్ శోభాయాత్ర ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన కూడళ్ల మీదుగా కొనసాగింది. భక్తులు శోభాయాత్రలో ఉన్న స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వారి ప్రతిమను ట్రాక్టర్ పై కూర్చోబెట్టి ర్యాలీ ప్రారంభించగా.. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శోభాయాత్రలో పాల్గొని ట్రాక్టర్ నడపడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, కుటాల లక్ష్మణ్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## అంజనీ పుత్రుడా వీరాధి వీరుడా.. భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి..



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** లోలూరు గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం హనుమాన్ వేడుకలును అర్చకులు మోహన్ కృష్ణ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆంజనేయ పుత్రుడికి అర్చకులు విశేష పూజలు సుందరకాండ పరాయణ మరియు అలంకారం మరియు పండ్లతో, నూతన వస్త్రాలు అలంకరణ చేయడం జరిగింది.

## పార్టీ జెండా మోసిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు..

▸▸ మొదటి పేజీ తరువాయి

తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి సభకు హాజరయ్యారు. అక్కడ పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించిన తర్వాత మహానాడుని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తాను ఈ విధంగా వేదిక మీద మాట్లాడుతున్నానంటే దానికి కారణం ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనన్నారు. ఆరోజు పరిటాల రవీంద్రని ఎన్టీఆర్ పార్టీలోకి ఆహ్వానించారని.. ఆ డి చేయాలన్నారు. ఆరోజు పరిటాల రవీంద్ర జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో స్థానిక సంస్థల్ని ఏకగ్రీవం చేశారని.. అదే స్ఫూర్తితో మనం కూడా ఏకగ్రీవం దిశగా పని చేయాలని సూచించారు....

### రాప్తాడులో మళ్లీ అభివృద్ధి, సంక్షేమం కనిపిస్తోంది..

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ఒక నెలకు 47వేల 186మందికి, సుమారుగా 21 కోట్ల 9లక్ష రూపాయలు పంపిణీ ఇస్తున్నామన్నారు. ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు ద్వారా 42 కిలోమీటర్లు సి.సి.రోడ్లు నిర్మాణాం, 108 కిలోమీటర్లు బి.టి.రోడ్లు నిర్మాణాం మొత్తం వంద కోట్ల వరకు ఖర్చు చేసినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ కింద ఇంతవరకు 269 లబ్దిదారులకు గాను 2 కోట్ల 60 లక్షలు పంపిణి చేశామని.. ఎల్ఓసీ కింద ముగ్గురికి 11 లక్షల 25 వేలు మంజూరు చేసినట్టు తెలిపారు. కార్బన్ సిటీ, తోపుదుర్తి, గొరిదిండ్ల,ముత్తవకుంట్ల గ్రామాలలో 4 కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణం, వందల సంఖ్యలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, గోకులం షెడ్స్,



డ్రిప్ స్ప్రింక్లర్లు 10ఎకరాల లోపు పొలం ఉన్న రైతులకు వచ్చేలా చేశామన్నారు. మరోవైపు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నట్టు చెప్పారు. ప్రవేశపెట్టిన తీర్మాణాలను ఆమోదించారు. వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు..

### పరిటాల రవి స్ఫూర్తితో పని చేయండి.. అధ్యక్షుడు, అబ్జర్వర్..

అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ పేరు చెబితే ఎక్కడైనా గుర్తొచ్చేది పరిటాల రవీంద్ర పేరు అని.. ఆయన ఒక బ్రాండ్ గా మారారని హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప, రాప్తాడు నియోజకవర్గ అబ్జర్వర్ కృష్ణమ్మ అన్నారు. ఆయన ఏవిధంగా ఆ రోజు కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొని నిలబడ్డారో.. మనం కూడా అదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని వాటిన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మినీ మహానాడు అంటేనే మనకు ఒక పండుగ లాంటిదని.. ఈ పండుగ వాతావరణంలోనే మనం తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్ లో అమలు చేసే విధంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మహిళ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి సందర్భంగా నెట్టికంటూనికి విశేష పూజలు

### స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సోదరులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి సందర్భంగా స్వామి వారికి పుష్పాలంకరణ, తోమాల సేవ, స్వర్ణ వజ్రకవచ అలంకరణలో శ్రీ స్వామివారు, ఉదయం 9 గంటలకు శ్రీరామ పట్టాభిషేకం, తదుపరి బలిహరణ, పూర్ణాహుతి, కలశో ద్వాసన, శ్రీ స్వామివారికి మహాదాశీర్వాచనము, ఉదయం 7:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు పాత్ర కాల ఆరాధన, వేద, సుందరకాండ, మన్యసూక్త పారాయణములు, హెూమలు, శ్రీ రామ, ఆంజనేయ మూల మంత్ర అనుష్టానములు, తీర్థ ప్రసాద వితరణ, మరియు సాయంత్రం 5:30 నిమిషాలకు శ్రీ స్వామివారి ఉష్టి వాహనము (ఒంటివాహనంపై) ప్రాకారోత్సవము నిర్వహించబడింది. అనంతరం స్వామి వారిని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు సోదరులు దర్శించుకోవడం జరిగింది. వారిని ఆలయ ఈఓ, ఆలయ చైర్మన్, వేద పండితులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం, తీర్థ



ప్రసాదాలు అందజేశారు. అలాగే స్వామి వారిని ఎమ్మెల్సీ డా మధుసూదన్ దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారిని ఆలయ ఈఓ, ఆలయ చైర్మన్, అధికారులు, వేద పండితులు, అర్చకులు స్వాగతం పలికారు అనంతరం స్వామి వారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారికి శ్రీ కాశం శెట్టి చందు విద్యాసాగర్, శ్రీనాథ్ ఏజెన్సీస్ గుంతకల్లు వారు భక్తుల సౌకర్యార్థం వాటర్ ట్యాంకర్ ను ఆలయానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కె.వాణి, ఆలయ చైర్మన్ కె.సుగుణమ్మ, ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఐకమత్యంతో నడుద్దాం... స్థానిక సంస్థల్లో ఏకపక్ష విజయం సాధిద్దాం.

### - పార్టీ శ్రేణులకు పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ పిలుపు

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ సభ్యులు ఐకమత్యంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్ష విజయాన్ని సొంతం చేసుకుందామని పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. అనంతపురం ఏంవైఆర్ ఫంక్షన్ హాలులో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ జిల్లా మహానాడులో ఆయన మాట్లాడారు. ప్రతి చోటా అసంతృప్తి, భేదాభిప్రాయాలు ఉన్నట్లే పార్టీలోనూ చిన్నచిన్న అభిప్రాయభేదాలు సర్వ సాధారణమన్నారు. వాటిని పెద్దవి చేసుకోకుండా కలసి మెలసి పార్టీనీ సమిష్టిగా ముందుకు తీసుకెళ్లడానికి బాటలు వేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించటానికి మంత్రి లోకేష్ బాబు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారన్నారు. పెద్దపెద్ద కంపెనీలను ఆకర్షించి రాష్ట్రంలో విరివిగా పరిశ్రమల స్థాపనకు, అభివృద్ధికి ఇరువురు తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. అలాంటి వారి నాయకత్వంలో పనిచేస్తున్నందుకు ప్రతి తెలుగుదేశం కార్యకర్త ఎంతో గర్విస్తున్నారాన్నారు. రాష్ట్రం కోసం వారుచేస్తున్న శ్రమకు గుర్తింపుగా మనం కూడా పార్టీ బలోపేతానికి ఐకమత్యంతో ముందుకు



నడవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు పోటీచేసిన అన్ని స్థానాల్లో విజయభేరి మ్రోగించాలన్నారు. రాయలసీమ జిల్లాలకు అతి ముఖ్యమైన హంద్రీనీవా ప్రాజక్టును వేగవంతంగా పూర్తి చేసేలా జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఆర్థికశాఖ నిర్వహణ అత్యంత బాధ్యతతో కూడుకున్నది, క్లిష్టమైనదన్నారు. ఎన్నో వాటికి నిధులు సకాలంలో అందించే గురుతర బాధ్యత చేపట్టిన మంత్రి హంద్రీనీవాకు నిధుల కేటాయింపులో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రాజెక్టులో అంతర్భాగమైన బిటీపి, పేరూరు, 36సీ ప్యాకేజీ పనులు పూర్తి చేయగలిగితే ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందన్నారు. గత వైకాపా పాలనలో టిడిపి నాయకులు మొదలు కార్యకర్తల వరకు ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. వైకాపా ఆగడాలను, అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొని పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తోడ్పడిన వారి శ్రమకు తప్పక తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నందు హనుమానా శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ప్రధాన అర్చకులు విజి స్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే గంగపూజ పంచామృతాభిషేకాలు ఆకు పూజ మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించి ప్రసాదం వినియోగించారు. శ్రీ హనుమాన్




మూల విరాట్ కి ప్రత్యేకంగా అలంకరించిన వెండి కవచం ఆక పూజ నీ భక్తాదులు ప్రత్యేకంగా తిలకించారు. అనంతరం స్వామివారికి కీర్తనలు ఆలపించారు.

## యోగా సాధనతో మానసిక ప్రశాంతత..

### - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి.మేజర్ న్యూస్: యోగ సాధన చేయడం వలన మానసిక,శారీరక ప్రశాంతత కలుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు.గురువారం పుట్టపర్తి మైనార్టీ షాదిఖానా లో రెండవ రోజు జిల్లా కలెక్టర్ యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రతిరోజు యోగ చేయడం వలన మనిషిలో అనేక లాభాలు కలుగుతాయన్నారు. మానసిక,శారీరక ప్రశాంతత కలిగి రోజంతా ఉత్సాహంగా గడపవచ్చునన్నారు. ప్రతి ఒక్కరు యోగ కార్యక్రమాలలో విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ నెల 22 నుంచి 27 వరకు మండల స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు, అవసరమైన శిక్షణ, మానోత్సవాల ప్రాధాన్యతను వివరించాలన్నారు. 28 నుంచి జూన్ 3 వరకు మండల స్థాయిలో, 4 నుంచి 6 వరకు గ్రామ స్థాయిలో ప్రజలకు శిక్షణ ఇవ్వాలన్నారు. 8, 9 తేదీల్లో యోగాసన పోటీలు నిర్వహించి విజేతలకు ధ్రువీకరణ పత్రాలు ప్రదానం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్. యోగ గురువులు పాల్గొన్నారు.

## అధికారులు మారినా.. ఆ గ్రామ సచివాలయ సమాచార బోర్డులో మారని పేర్లు?

### - సంవత్సరం క్రితం ఉన్న అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లే ఇప్పటికీ దర్శనం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఎప్పుడు ఏ అధికారి విధి నిర్వహణలో ఉంటే ఆ అధికారి పేరు, ఫోన్ నెంబరే... ఆ కార్యాలయ సమాచారహక్కు చట్టం బోర్డులో తప్పనిసరిగా నమోదు చేయాలి. కానీ అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి గ్రామ సచివాలయ సమాచార శాఖ హక్కు చట్టం బోర్డులో... దాదాపు సంవత్సరం క్రితం ఉన్న ఎంపీడీవో భాస్కర్ రెడ్డి , ఈ ఓ ఆర్ డి అలివేలమ్మ, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పేర్లు, వారి ఫోన్ నెంబర్లే ఇప్పటికి దర్శనమిస్తున్నాయి. మరి ఇది అధికారుల నిర్లక్ష్యమా.. అలసత్వమా... అర్థం కావడం లేదు. ఒక్కొక్కసారి సచివాలయానికి వచ్చే వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు... ఆ సచివాలయ సమాచార బోర్డులో ఉన్న ఫోన్ నెంబర్లకే పలువురు ఫోన్లు చేస్తున్నారు. ప్రజలకు ప్రస్తుతం ఉన్న అధికారులు ఎవరో కూడా తెలియని పరిస్థితి. మండల అధికారులు స్పందించి సమాచార హక్కు చట్టం బోర్డులో ప్రస్తుతము ఉన్న అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లు ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉంది.

## వైభవంగా హనుమాన్ జయంతి శోభాయాత్ర...

### - జై హనుమాన్ అని నామస్మరణతో మారుమ్రోగిన పురవీధులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణం హిందూ సురక్ష సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ జయంతి శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జన సందోహం నడుమ సూగురు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకిలో సీత రామ లక్ష్మణుల ఆంజనేయ స్వామి ప్రతిమల ఊరేగింపుతో హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. కాసాయి జెండాల చేత భూని రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అనే నినాదాలతో ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర సాగింది. జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నామ స్మరణంతో ప్రధాన వీధి గుండా హనుమాన్ శోభాయాత్ర సాగించారు. సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయం నుండి వాల్మీకి సర్కిల్, పొట్టి శ్రీరాములు సర్కిల్, మెయిన్ బజార్, గాంధీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా శ్రీ కంఠపురం, మోడల్ కాలనీ ఆంజనేయ స్వామి దేవాలయం వరకు హనుమాన్ శోభయాత్ర సాగింది, ఎంతో ఉత్సాహంగా హనుమాన్ శోభ యాత్ర నిర్వహించిన ర్యాలీలో పెద్ద సంఖ్యలో యువత, ప్రజలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా హనుమద్ జయంతి వేడుకలు

### - ప్రత్యేక పూజలు, భారీ అన్నదానం



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం ఆర్ట్స్ కళాశాల హాస్టల్ సమీపంలోని వెంకటరెడ్డి వీధిలో హనుమద్ జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. కార్యనిర్వాహకులు వీరాంజనేయులు, శ్రీనివాసులు, సురేష్, సాయిల ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆకు పూజ కట్టి తులసీ హారం వేసి సుగంధ పుష్పాలతో అలంకరించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అమితాసక్తి చూపారు. అనంతరం అన్నప్రసాద వితరణ గావించారు. అన్నదానంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో మహేష్ ఆదిత్య, రాజేష్, రోషన్, బాబావలి, సంతోష్‌లు పాల్గొన్నారు.

## నిత్యం యోగాసనాలు వేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలి






### - డిఎంఅండ్‌హెచ్ఓ డా.ఈ బి దేవి



అనంతపురం,మేజర్ న్యూస్: వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ నిత్యం యోగాసనాలు వేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలనిడిఎం అండ్ హెచ్ ఓ డా.ఈ బి దేవి తెలిపారు. గురువారం ఉదయం అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ వివేకానంద యోగా సెంటర్లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా డిఎం అండ్ హెచ్ ఓ డా. ఈ బి దేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎం హెచ్వో మాట్లాడుతూ వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ నిత్యం యోగాసనాలు వేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర 2025 వరకు నెలరోజుల పాటు క్యాంపెయిన్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగా కార్యక్రమాల్లో పాల్గొనేవారందరు యోగయాప్ లో పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యోగా గురువు వై.ఆంజనేయులు ఆసనాల ప్రాముఖ్యత వివరిస్తూ యోగ ఆసనాలు వేయించారు. వివేకానంద యోగ ఆర్ట్స్ కాలేజీ సెంటర్ లో ప్రతిరోజు ఉచితంగా యోగా శిక్షణ ఇస్తున్నట్లు వై. ఆంజనేయులు తెలిపారు. ఆసక్తిగలవారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో డిఐపిఆర్ఓ పి .గురుస్వామి శెట్టి, ఆయుష్ జిల్లా అధికారి డా. రామ్ కుమార్, డి ఆర్ డి ఏ పి డి శైలజ, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. పద్మ శ్రీ,, మెడికల్ సిబ్బంది, యోగ గురువులు దివాకర్, డా. శ్రీనివాసులు , వివేకానంద యోగ ఆర్ట్స్ కాలేజ్ సెంటర్ యోగ సాధకులు , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రారంభ వేడుక




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యోగాంధ్రాలో భాగంగా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో పాండురంగ నగర్ నందు ఉన్న యోగా సెంటర్ లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రారంభ వేడుకలో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్య దృష్ట్యా కూటమి ప్రభుత్వం నేటి నుండి అంతర్జాతీయ యోగా డే జూన్ 21వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో అందరూ తప్పకుండా యోగా చేయాలని పిలుపునిచ్చారు. యోగా అనేది ఆరోగ్యకరమైన శక్తిని పుంజుకునే ఆనందకరమైన అనుభూతినిచ్చేది, ఇది సులభమైన మరియు కష్టతరమైన శ్వాసప్రక్రియతో కూడుకున్నటువంటి ప్రక్రియ దీనిద్వారా శారీరక, మానసిక సమతౌల్యం, ఏర్పడుతుందన్నారు. ఇందులో యోగాసనాలు, శ్వాసప్రక్రియ, యోగాకి సంబంధించిన జ్ఞానము, ధ్యానము పొందు పరిచబడి ఉంటాయనీ ప్రతి రోజు యోగా చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసుకుంటాయన్నారు. దీర్ఘకాలికమైన అనారోగ్యాల నుండి బయట పడుతారు. ఆతురత తగ్గి, ఓర్పు పెరిగి, కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా సెక్రటరీ బద్రీనారాయణ, జాయింట్ సెక్రటరీ, మహేంద్ర, బాలాజీ, పీడీ లోక్‌నాథ్, మునిసిపల్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## బీసీ మహిళ జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మకు క్షమాపణ చెప్పాలి..

### - చంద్రాచెర్ల హరి డిమాండ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ అనుమతి లేకుండా వారి ఛాంబర్ లోకి ప్రవేశించి దౌర్జన్యం చేసిన ముగ్గురు శాసనసభ్యులు తక్షణమే క్షమాపణ చెప్పాలని బహుజన యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రచెర్ల హరి డిమాండ్ చేశారు. గురువారం హరి ఆధ్వర్యంలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రాచెర్ల హరి మాట్లాడుతూ.. ఎం ఎల్ ఏ ల వైఖరిని వారి దౌర్జన్యాన్ని ఖండిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రవర్తించకుండా ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రథమ మహిళ క్యాబినెట్ హోదాలో ఉన్న ఒక మహిళా చైర్ పర్సన్ ని తన యొక్క అనుమతి లేకుండా తన ఛాంబర్ లోకి ప్రవేశించడమే కాకుండా జిల్లా పరిషత్ చైర్మన్ ను, సీఈఓ ను సభ్య సమాజం తలదించుకునేలా గట్టిగా అరుస్తూ,దూషిస్తూ, దౌర్జన్యం చేయడం ఏమిటని సమాజంలో మొదటి మహిళ జిల్లా పరిషత్ చైర్మన్ కి రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జడ్పీ చైర్మన్ ఛాంబర్ లో దౌర్జన్యం చేసిన ఎమ్మెల్యేలు తక్షణమే క్షమాపణ చెప్పాలని లేకపోతే మరెన్నో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో లేని కార్యాలయాలు ఎన్నో ఉన్నాయని వాటిపై ప్రజా సమస్యలపై, ప్రజా బాగోగులపై, ప్రజల ఇబ్బందులపై, ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించకుండా ఇలాంటి చిన్న చిన్న విషయాలపై రాద్ధాంతం చేయడం తగదని హితవు పలికారు. కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక కుళ్లాయప్ప, కనగానపల్లి మాజీ జెడ్పిటిసి అంకె లక్ష్మన్న, జై భీమ్రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్టు రామాంజనేయులు, విద్యార్థి నాయకులు గంగవరం శశి,నసనకోట ముత్యాలు, మాదాపురం అనిల్, ఉపాధ్యక్షులు యోహాను ఏపీ కార్మిక సంఘం నాగేంద్ర, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నరేష్, రవికుమార్ నాయక్,జై భీమ్రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగరాజు, బేడ బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు తాటికొండ నాగరాజు ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షుడు సాకే వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపాలిటీ అభివృద్ధికి రూ.4.30 కోట్లు మంజూరు

**-మంత్రి సత్యకుమార్ ప్రత్యేక చొరవతోనే సాధ్యం**
**-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో ధర్మవరం మున్సిపాలిటీకి ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరయ్యాయని మంత్రి కార్యాలయ ఇన్చార్జి హరీష్ బాబు పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం మార్గంలో రూ.4.30 కోట్ల నిధులు కేటాయించబడ్డాయి. ఈ నిధుల ద్వారా రూ.1.29 కోట్లు ఘన వ్యర్థాల నిర్వహణకు,రూ.1.29 కోట్లు తాగునీటి సరఫరా మెరుగుదలకు, రూ.1.72 కోట్లు మునిసిపాలిటీ సాధారణ అభివృద్ధి పనులకు కేటాయించబడ్డాయన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పన, శుభ్రత, ఆరోగ్య భద్రత పరంగా నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా మంత్రివర్యులు శ్రద్ధ వహిస్తున్న విషయం ప్రత్యేకంగా ప్రస్తావించారు ఈ నిధుల ద్వారా పట్టణ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ సందర్భంలో ధర్మవరం ప్రజలు రాష్ట్ర మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# యోగాతో మానసిక ఉల్లాసం

**-యోగా చేస్తున్న ఆర్డీఓ, కమిషనర్**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** యోగా సాధనతో బహుళ ప్రయోజనాలు చేకూర్చే ఆర్డీఓ మహేశ్ అన్నారు. యోగాంధ్ర-2025 భాగంగా గురువారం ఉదయం స్థానిక బాలురక్రీడమైదానంలో యోగా సాదన ప్రారంబించారు. ఈ సందర్భంగాఆర్డీఓ మాట్లాడుతూ... యోగా సాదనతో మానసిక, శారీరక ఆరోగ్యం ఎంతో మెరుగుపడడానికి. అదేవిధంగా ప్రశాంతత, ఆధ్యాత్మిక చింతన వృద్ది చెం దుతేందుకు. వచ్చే నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. యోగాంధ్ర-2025 పేరుతో అప్పటి వరకు జరిగే యోగా శిక్షణలు, ప్రదర్శనలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు.. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఎంపీడీవో సాయి మనోహర్, టిపిఓ పెనుబోలు విజయభాస్కర్, యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గాజుల సోమేశ్వర్ రెడ్డి, సభ్యులు ఈశ్వర్, రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మినీ మహానాడుకు తరలిరండి

**-టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఈ నెల 24వ తేదీన పుట్టపర్తిలో నిర్వహించే మినీ మహానాడు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణ చౌదరి కోరారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మినీ మహానాడు కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుంది. మండలంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాలను విజయ వంతం చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద నుండి ఉదయం 10.00 గంటలకు వాహనాల్లో ర్యాలీగా వెళ్ళడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తరలి రావాలని పిలుపు ఇచ్చారు.

# మజ్జిగ పంపిణీ

**- గీతం సేవా ట్రస్ట్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని కొత్తపేట ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా భక్తాదులు, ఆలయ కమిటీ, కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహిస్తూ వివిధ పూలమాలలతో అలంకరించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. తదుపరి గీతం సేవా ట్రస్ట్ వారు ఆలయానికి వచ్చిన భక్తాదులకు మజ్జిగతో పాటు ప్రసాదమును పంపిణీ చేశారు. వీరి సేవలు పట్ల భక్తాదులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయాలలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు అర్చకులు, ఆలయ కమిటీ, భక్తుల అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని చెరువు కట్ట వీధిలో గల శ్రీ జీవి ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలు అర్చకులు చంద్రకాంతచార్యులు శ్రీనివాసచార్యులు, కమిటీ, భక్తల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేకంగా అర్చనలు, పూజలు, వివిధ అభిషేకాలు నిర్వహించారు. శ్రీనివాస నగర్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయములో అర్చకులు రాజేష్ ఆచార్యులు, భక్తాదులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం అన్నదానంతో ముగిసింది.

# డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల టౌన్ ఫస్ట్ శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలనందు శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ప్రభంజనం సృష్టించిందని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్, కళాశాల ఇన్చార్జి రమేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బీకాం నందు కళాశాల విద్యార్థిని జీ. పావని 97.5 శాతము, బీఎస్సీ నందు జయచంద్రిక 90 శాతముతో టౌన్ ఫస్ట్ ర్యాంకులను సాధించారని వారు తెలిపారు. అలాగే జ్యోతిక 96 శాతముతో టౌన్ సెకండ్ ర్యాంకు, తనూజ మరియు షాఫియా 93 శాతముతో టౌన్ థర్డ్ ర్యాంకును సాధించారని తెలిపారు. అదేవిధంగా బీకాం నందు భావన 92 శాతము, లోకనాథ్ 92 శాతము, ప్రీతి 90 శాతము, బుషారా 90 శాతము, సాదియా భాను 90 శాతము, తదుపరి బీఎస్సీ గ్రూపు నందు మధుశాలిని 88 శాతము, అమృత సాయి 87 శాతము, లావణ్య 85 శాతము, రవితేజ 85 శాతము, మణికంఠ 84 శాతము, ప్రత్యూష 81 శాతము, బీబీఏ నందు రాజేష్ 80 శాతము తో పట్టణంలోనే అగ్రగామి సంస్థగా మరొక్కమారు నిరూపించుకున్నదని, ఇంతటి విజయానికి కారణమైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి కళాశాల యాజమాన్యం తరపున హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణయ్య, శ్రీనివాసులు, జయకృష్ణ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని హనుమాన్ జయంతి వేడుకలను ఆంజనేయస్వామి ఆలయాల్లో అర్చకులు, ఆలయ కమిటిసభ్యులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని కొత్తపేట, శ్రీనివాసనగర్, లక్ష్మీచెన్నకేశవపురం, లిం గిశెట్టిపాళ్యం తదితర ప్రాంతాల్లోని ఆంజనేయస్వామి, ఇతర ఆలయాల్లో కూడా హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కొత్తపేట, శ్రీనివాసన నగర్లోని ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు ఆంజనేయస్వామి మూలవిరాట్లకు పంచామృతాభిషేకం, ఆకుపూజతో తదితర పూజా కార్యక్రమాలు అర్చకులు చేశారు. ఆంజనేయస్వామిని దర్శించుకోవడానికి భక్తులు క్యూకట్టారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించారు.

# ఉపాధి హామీ పనులను బాధ్యతతో చేయండి..

**-ఎంపీడీవో కమల భాయి**



**రామగిరి మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పనులను బాధ్యతతో చేయించండి అని రామగిరి ఇంచార్జ్ ఎంపీడీవో కమలాబాయి తెలిపారు. గురువారం ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారము ఉపాధి హామీ శ్రామికులతో యోగా చేయించి యోగ ప్రాముఖ్యతను గూర్చి, దాని వలన కలిగే ఆరోగ్య ఉపయోగాలను గూర్చి వారికి వివరించడం జరిగింది. ఎంపీడీవో కమలాబాయి మాట్లాడుతూ ప్రతి ఉపాధి హామీ శ్రామికుడు 307 రూపాయలు ఉపాధి వేతనం వచ్చే విధంగా కొలతలు తీయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శంకర్, జెఈ జయరామిరెడ్డి, బి ఎఫ్ టి రామంజి, అశ్వర్థ, అవినాష్ యోగ ,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# నసనకోట ముత్యాలమ్మ ఆలయ హుండీ లెక్కింపు..



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలో ప్రఖ్యాతిగాంచిన నసనకోట ముత్యాలమ్మ దేవస్థానం నందు 70 రోజులకు గాను గురు వారం హుండీ లెక్కించారు.. హుండీ లెక్కింపు ద్వారా 7,59,214 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఏఓ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా రామగిరి బ్యాంక్ మేనేజర్ మరియు సిబ్బంది ముత్యాలంపల్లి, నసనకోట గ్రామస్తులు, దేవాదాయ శాఖ జిల్లా అధికారి బి నరసింహరాజు వారి ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు.

# కార్యకలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

**నూతన టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో వుంటూ పార్టీ అభిరుద్ధికి కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ మండల నూతన కన్వీనర్ బాలకృష్ణ చౌదరి అన్నారు. పెనుకొండలో బుధవారం జరిగిన మినీ మహానాడు కార్యక్రమం గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ నూతన కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుచు తనను ఏకగ్రీవంగా గోరంట్ల మండల నూతన కన్వీనర్ గా ఎన్నుకోవడం పట్ల తనకు ఆనందంగా ఉందని తెలిపారు. మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్ కు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సత్కరించి, పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాగే నూతన మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరిని స్వాగతిస్తూ ఘనంగా సత్కరించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజ నాగేనాయక్, మాజీ సర్పంచ్ లు నరేష్, నీడిమామిడి, పచ్చ అశోక్ హరి, అనుమోలు ఉత్తమ రెడ్డి, నిమ్మల శ్రీధర్, ఉత్తమ రెడ్డి, నాగరాజు, వేణుగోపాల్, వృషభ దేవుడు, ప్రకాష్, జయరామ్, మహేంద్ర, మల్లా పల్లి మొహమ్మద్, శ్రీనివాసులు, నరసింహులు, బెల్లాల చెరువు చంద్ర, మాజీ సర్పంచ్ తిరుపాల్, సుబ్బరాయుడు, అచ్యుత్ చౌదరి, శ్రీనివాస నాయక్, రవి నాయక్, రామచంద్ర రెడ్డి, సోమశేఖర్ అజుము గిరితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంధుల ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలంలోని అంధుల ఆశ్రమ పాఠశాలలో జెసి అభిషేక్ కుమార్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. అదేవిధంగా మండలంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న భవనాలు నాడు నేడు పనులలో పూర్తి అయిన భవన నిర్మాణాల గురించి ఆరా తీశారు. అందుల ఆశ్రమం పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి ఆర్ఓ ప్లాంట్ సిబ్బంది కొరత ఉందని తెలిపారు. అనంతరం మోద పంచాయతీ పుట్టగుర్లపల్లిలో రైతుల పొలాల్లోకి వెళ్లి రీ సర్వే ప్రక్రియలో భాగంగా గ్రామ క్షేత్రాన్ని తిరిగి సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హసీనా సుల్తానా ఆర్ఐ సిద్దేశ్వర వీఆర్వో కృష్ణమూర్తి మద్దిలేటి , సిబ్బంది పాల్గొన్నారు.

## రొళ్ల వైసీపీ నూతన ఉపాధ్యక్షుడి నియామకం..



రొళ్ల మేజర్ న్యూస్:వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పదవుల భర్తీలో భాగంగా పలు నియామకాలను ఆ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టారు. ఈ మేరకు సత్య సాయి జిల్లా రొళ్ల మండలం వైయస్ఆర్సీపీ ఉపాధ్యక్షునిగా రొళ్ల నాగేష్ ను అధిష్టానం ఎన్నిక చేసినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాగేష్ మాట్లాడుతూ.. మండలంలోని వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు ప్రజల సహకారాలతో ముందడుగు వేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ అహర్నిశలు పార్టీ కోసం శ్రమిస్తూ ప్రజల కోసం పని చేస్తానని తెలియజేశారు.

## మండల వైకాపా ప్రధాన కార్యదర్శిగా రాజారాం



మడకశిర, మేజర్ న్యూస్ : మండల వైఎస్సార్సీపీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఇటీవలే కొండపల్లి రాజారామ్ ను మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నియమించడం పట్ల నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కొండపల్లి రాజారాం మాట్లాడుతూ, మండల వైఎస్సార్ సీపీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి అదేవిధంగా సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్, మడకశిర నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలకప్పకు, మాజీ మంత్రి వర్యులు నరసే గౌడ్, రాష్ట్ర వక్కలిగ అనుబంధ కమిటీ అధ్యక్షులు రంగేగౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నళిని అదేవిధంగా తనకు సహకరించిన నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పాలపాటి దిన్నెలో హనుమాన్ జయంతి వేడుకలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : హనుమాన్ జయంతి వేడుకలు సందర్భంగా గురువారం మండలంలోని శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి ఆలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారి మూల విరాట్ కు ప్రత్యేక అలంకరణ, అర్చనలు, అభిషేకాలు, ఆకు పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దూప దీప నైవేద్యం సమర్పించారు. ఉత్సవ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## అంజనీ పుత్రుడికి విశేష పూజలు



గార్లదిన్నె మేజర్ న్యూస్ : లోలూరు గ్రామంలో బుధవారం హనుమాన్ జయంతి వేడుకలు ను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఆంజనేయ పుత్రుడికి అర్చకులు విశేష పూజలు సుందరకాండ పరాయణ చేశారు. అలంకారం , పండ్లతో, నూతన వస్త్రాలు అలంకరణ చేయడం జరిగింది అన్ని మోహన్ కృష్ణ తెలిపారు.

## యోగాపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం

### - మేజర్ పంచాయతీ కార్యదర్శి అరుణ

పరిగి మేజర్ న్యూస్:ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్ప వరం యోగా అని, యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని కొడిగేనహళ్లి మేజర్ పంచాయతీ కార్యదర్శి అరుణ అన్నారు. మండల పరిధిలోని కోడిగేనహళ్లి పంచాయతీలో మే21నుంచి జూన్ 21 వరకు ఉదయం 7గంటల నుంచి 8గంటల వరకు కార్యక్రమం ఏపీ ఆర్ ఎస్ స్కూల్ గ్రౌండ్ లో నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొంటారని అదేవిధంగా మండలంలోని ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్య కొడిగేనహళ్లి పంచాయతీగా తీర్చిదిద్దాలని ఓ ప్రకటనలో తెలిపారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ

పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో పలు ఆలయాలలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు దివ్య ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పరిగి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఇండియన్ గార్మెంట్స్ దగ్గర నుంచి వాల్మీకి సర్కిల్ పైడేటి సర్కిల్ వరకు 200మందితో బైక్ ర్యాలీ నిర్వహించారు పలు ఆలయల్లో గురువారం పెద్ద హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని హనుమాన్ విగ్రహానికి అభిషేకాలు, పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చందనం వేసి తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గ్రామస్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ హనుమంతుడు అంతులేని పరాక్రమశాలి అయ్యుండీ రాముడి సేవలో గడపడానికే ప్రాధాన్యత ఇచ్చాడు. హనుమంతుని నిరుపమానమైన భక్తికి ఇంతకంటే కొలమానం ఇంకేం కావాలి జై హనుమాన్ జైశ్రీరామ్ అంటూ మండలంలో ఉన్న దేవస్థానాలకు తనవంతుగా ఒక రోజు కేటాయించి సొంత డబ్బులతో కనుమరుగవుతున్న హిందూ



దేవాలయాలకు పెయింటింగ్ వేయించి ప్రతి ఒక్కరికి హిందూ దేవాలయాల పట్ల అవగాహన కల్పిస్తామని కులం మతం భేదాలు లేకుండా హిందువులు ఐకమత్యంగా ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ నరసింహ మూర్తి శివ 108 మూర్తి బద్రి అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎండియూ ఆపరేటర్లను కొనసాగించాలంటూ వినతి

అగళి మేజర్ న్యూస్: స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండలంలో పనిచేస్తున్న ఎండీయూ ఆపరేటర్లను కొనసాగించాలని కోరుతూ తహసిల్దార్ సుబ్బారావుకు గురువారం వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఎండీయూ ఆపరేటర్ల గా ఉద్యోగం కల్పించి 6 సంవత్సరాల వరకు జీవో జారీ చేశారని ఉన్నపళంగా తమను విధుల నుంచి తొలగిస్తే తమ కుటుంబాలు వీధిన పడతాయని ఎండియు ఆపరేటర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా కష్టకాలంలో డబుల్ రేషన్ పంపిణీ చేస్తూ రెడ్ జోన్లలో కూడా పని ఒత్తిడి పెరిగిన రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. 2024 విజయవాడ వరద బాధితుల సహాయార్థం దాదాపుగా 3 వేలకు పైచిలుకు వాహనాలతో 5 రోజులు నిద్రాహారాలు మాని సొంత డబ్బులతో వరద బాధితులకు ఆహార ధాన్యాలు ప్రభుత్వం వారి నిర్ణయం ప్రకారం పంపిణీ చేయడం జరిగిందన్నారు. మాకున్న కాల వ్యవధి ప్రకారం పొడిగించడం లేదా మా సేవలను వేరే గవర్నమెంట్



వాటిలో మార్చడం చేయాల్సిందిగా ప్రభుత్వం వారిని ఎండియు ఆపరేటర్లు కోరుతున్నారు. ఇందుకు స్పందించిన తహసిల్దార్ సుబ్బా రావు మీ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్,నవీన్ కుమార్, కృష్ణ, ప్రసన్న, గోవిందరాజు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా దేవాలయాల్లో గురువారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. స్థానిక పాత ఊరులోని సూర్య చంద్ర ప్రభ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ మూల విరాట్ కు వెన్నతో అలంకరించి, స్వామి వారికి ప్రీతికరమైన ఆకు పూజలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తుల తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. స్థానిక శ్రీ గణేశా హరిహర దేవాల యంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి



ప్రత్యేకంగా అలంకరించి పూజలు హోమాలు నిర్వహించారు. పలు వురు ఆకు, పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. వివిధ గ్రామాల్లో ఆంజనేయ దేవాల యాలు, రాములవారి దేవాలయాల్లో ప్రజలు హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన పురం, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికమ్మ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాల యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపికమ్మ, నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి అన్న, శ్రీ సత్యసాయి జిల్లా బూత్ కమిటీ విభాగం అధ్యక్షుడు లోకేష్ వాల్మీకి మరియు అతని కుటుంబ సభ్యులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల కరెంట్ షాక్ కు గురై లోకేష్ వాల్మీకి కుమారుడు అశ్విన్ కొద్దిరోజుల క్రితం స్వర్గస్తులైనాడు, అదే సమయంలో ఈ విషయాలన్ని తెలుసుకొని లోకేష్ వాల్మీకి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆ బాలుడి మృతి చాలా బాధాకరమని, ధైర్యంగా ఉండాలని, కేసులకు భయపడవద్దని, పార్టీ ఎల్లవేళలా తోడుగా ఉంటారని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భరోసా కల్పించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ హిందూపురంలో మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా టియన్ దీపికమ్మ ముందుండి చూసుకుంటారని, కార్యకర్తలు అందరూ ధైర్యంగా పార్టీ కోసం పనిచేయాలని పేర్కొన్నారు.

## కదిరి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం..

### - మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిషా



కదిరి, మేజర్ న్యూస్ :కదిరి పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిషా పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద పట్టణ పరిశుభ్రత కై నూతనంగా 2 ట్రాక్టర్లను, 50 పుష్కట్ బండ్లను కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశానుసారం ప్రారంభించినట్లు తెలిపారు. 50 పుష్కార్ట్ లకు గాను రూ. 14.5 లక్షలు, అదే విధంగా రెండు ట్రాక్టర్లకు రూ. 15.23 లక్షలు, మొత్తం రూ. 29.73 లక్షల వ్యయంతో కదిరి మున్సిపాలిటీ లో పరిశుభ్రత కోసం , పట్టణ సుందరీకరణ కై ఏర్పాటు చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా కదిరి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ సహకారంతో కృషి చేస్తామని . పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు సుధారాణి, రాజశేఖర చారి, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, టిడిపి నాయకులు బాహవుద్దిన్, బాబయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు పారిశుద్ధ్య కార్మికులు, పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి..

## – కలెక్టర్ టిఎస్ చేతన్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మరియు ఎక్స్పోర్ట్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఇప్పటివరకు పరిశ్రమల స్థాపనకు వచ్చిన సింగల్ డెస్క్ పోర్టల్ అనుమతులపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు



అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక అభివృద్ధికి ఆయువు పట్టు అయినా పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోనికి రావాలనుకునే వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లు, పరిశ్రమల శాఖ సమన్వయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో నూతనంగా పరిశ్రమల స్థాపనకు సంబంధించిన 21 యూనిట్లను నిర్దేశించిన గడువులోగా అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. అలాగే పరిశ్రమ స్థాపనకు రాయితీలకు సంబంధించి పెట్టుబడి సబ్సిడీ, విద్యుత్ రాయితీ, వడ్డీ రాయితీలకు సంబంధించి 37 దరఖాస్తులకు రాయితీ మంజూరు చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# ఇదేమి విడ్డూరం...

**– ఎవరేమనుకున్నా మాకేటి సిగ్గు.. – రోగుల అవస్థలు తమకు పట్టవు..**

**– అత్యాధునికమైన చాంబర్, వసతులతో కూడిన పార్కింగ్ – రోగులకు కనీసం స్ట్రెచ్చర్, వీల్ చైర్ లేక తీవ్ర అవస్థలు**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల బాధలను పట్టించుకోకుండా ఉన్నతాధికారులు తమకు సౌకర్యవంతమైన అత్యాధునికమైన పార్కింగ్ సౌలభ్యాన్ని కల్పించుకునేందుకు చర్యలు చేపడుతున్నారు. రోగుల బాధలు పట్టని వైనానికి ఈ అంశమే ప్రధాన కారణం. రోగులను తరలించేందుకు కనీసం వీల్ చైర్లు, స్ట్రెచ్చర్ లు లేక రోగులు అనేక అవస్థలు పడుతున్న వాటన్నింటినీ కనీసం పట్టించుకునే నాథులే కరువయ్యారు.

ఎవరేమీ అనుకున్నా తమకేటి సిగ్గు అంటూ వారు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేని దౌర్భాగ్యమైన అధికారులు ఉన్న నేపథ్యంలో వారు రోగుల మాటున తమ విలాసవత్తమైన ఛాంబర్ లను ఏర్పాటు చేసుకోవడమే కాకుండా, ఇప్పుడు ఏకంగా అత్యాధునికమైన హైడ్రాలిక్ పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోగులకు కనీస వసతులు కల్పించలేని అధికారులు వీటివల్ల ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ప్రయోజనం కలుగుతుందని ప్రశ్నిస్తున్నారు.

### దొంగతనాలను నివారించడంలో నిర్లక్ష్యం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వచ్చే రోగుల బంధువులకు కనీసం పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయడంలో తీవ్రలసత్వం ప్రదర్శిస్తున్న అధికారులు



దానిపై చర్యలు చేపట్టకుండా కేవలం తమ స్వార్థం కోసం హైడ్రాలిక్ పార్కింగ్ ప్రదేశాన్ని ఏర్పాటు చేయడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. నిత్యం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న చోరీలను నివారించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శిస్తున్నారు. ఏకంగా సెక్యూరిటీ సిబ్బందికి చెందిన రెండు ద్విచక్ర వాహనాలు ఎత్తుకెళ్లారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ప్రధాన అధికారి కార్యాలయం నుంచి టీవీ మాయమైంది ఈనాటి వరకు ఆ జాడ ఊసు కనిపించలేదు. అయినా వాటి గురించి పట్టించుకోని అధికార యంత్రాంగం హైడ్రాలిక్ పార్కింగ్ వల్ల రోగుల బాధలు తీరుతాయా అంటూ ప్రశ్నిస్తున్నారు.

### విరిగిపోయిన సామాగ్రినే దిక్కు...

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో అధికారులు విలాసవంతమైన వ్యవహార శైలిని కొనసాగిస్తుంటే ఆసుపత్రికి వచ్చే రోగులకు మాత్రం మరమ్మతుకు గురైన విరిగిపోయిన స్ట్రెచ్చర్, వీల్ చైర్ లో దిక్కుగా మారాయి. కనీసం వాటిని బాగు చేయిద్దామని ఇంగిత జ్ఞానం కూడా



లేకుండా అధికార వ్యవహారంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే వారికి కనీసం మంచి నీరు కూడా లభించలేని పరిస్థితి ఉన్న నేపథ్యంలో రాత్రి సమయాలలో నీరు కూడా కరువయ్యే పరిస్థితి నెలకొంది. వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పూర్తి చేయాల్సిన అధికారులు మాత్రం తమకు విలాసవంతమైన వ్యవహార శైలితో ఆసుపత్రిని ముందుకు నడిపిస్తున్నారే తప్ప రోగుల బాధలను మాత్రం ఏ మాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తీరుతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సింది పోయి హైడ్రాలిక్ పార్కింగ్ ద్వారా రోగులకు కలిగే లాభం ఏమిటని బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. కామాకేటి సిగ్గు ఏదన్నా కానీ అన్నట్లుగా వారి వ్యవహరిస్తున్న తీరు తీవ్ర దుమారంగా మారింది. అసలే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోటు లేకుండా తీవ్రవస్తులు పడుతున్న నేపథ్యంలో ప్రస్తుతం నిర్మిస్తున్న దానితో తమకేటి ప్రయోజనం అంటున్నారు.



# ప్రమాదవశాత్తు నీటి తొట్టెలో చిన్నారులు పడితే?

**– పాఠశాల వద్దే మూగ జీవాల కోసం నీటి తొట్టె నిర్మాణంపై విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాల పక్కనే మూగజీవాలకు నీరు అందించేందుకు కోసం నిర్మించిన నీటి తొట్టె పై చుట్టుపక్కల కాలనీలకు చెందిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ నిధుల కింద పశుసంవర్ధక శాఖ అధికారుల నిర్ణయం మేరకు ఈ పాఠశాల వద్ద నీటి తొట్టెను రెండు అడుగుల ఎత్తు, పొడవు దాదాపు ఆరు నుంచి పది అడుగుల వెడల్పు విస్తీర్ణంతో నిర్మించారు. అయితే ప్రాథమిక పాఠశాల పక్కనే ఈ నీటి తొట్టె నిర్మించడంపైనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రాథమిక పాఠశాలకు వచ్చే పిల్లలంతా ఐదు సంవత్సరాల నుంచి పది సంవత్సరాలు లోపు ఉన్నవారే కావడంతో ... ఎత్తు తక్కువగా పిల్లలు ఎవరైనా ప్రమాదవశాత్తు నీటి తొట్టెలో పడితే ... ప్రాణాలకే ప్రమాదమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు వచ్చే పిల్లలే కాకుండా పక్కనే సంచార జాతుల ప్రజలు కూడా నివసిస్తున్నారు. వారు పిల్లలు కూడా అటువైపే సంచరిస్తూ ఉంటారు. పొరపాటున ఈ నీటి తొట్టెలో పడితే ఎంత ప్రమాదమో.. ఈ నీటి తొట్టె నిర్మాణం చేసే సమయంలో సంబంధిత ఉపాధి హామీ సిబ్బంది, పశుసంవర్ధక శాఖ సిబ్బంది .. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకోకుండా ఎలా నిర్మాణం చేపడతారని ప్రశ్నిస్తున్నారు. మూగజీవాల కోసం నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం మంచిదేనని... అయితే పాఠశాల పక్కన కాకుండా మరో చోట ఏర్పాటు చేయాల్సిందని తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు.

## కూలీలతోనే ఉపాధి పనులు...

# యంత్రాలు ఉపయోగించలేదు : ఏపీడి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన పారం పాండ్ పనులలో ఎటువంటి యంత్రాలు ఉపయోగించలేదని ఏపీడి బి.జ్యోతి స్పష్టం చేశారు. గురువారం ఏ పి డి క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు పెద్ద సంఖ్యలో గ్రామ వికాస శ్రామికులు పారం పాండ్ పనుల లో పాల్గొని ఉండడం గమనించినట్లు తెలిపారు. ఫారం పాండ్ పనులను తామే మొదటి నుంచి చేయడం జరిగిందని, ఎటువంటి యంత్రా లను వినియోగిం చలేదని శ్రామికులు ఎపిడీ కి వ్రాతపూ ర్వకంగా తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఉపాధి పనుల సమీక్షలో ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ తో కలసి ఏపిడి పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులలో గ్రామ వికాస శ్రామికులు



పాల్గొనేలా సిబ్బంది చర్యలు చేపట్టాలని సూచిం చారు. ప్రతి గ్రామ పంచాయతిలోనూ తప్పనిసరి 25 పారం పాండ్ లు తవ్వించ డానికి సిబ్బంది కృషి చెయ్యాలని సిబ్బందికి ఏపిడీ తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీఓ మంజుల, ఈసి షేక్సా వలి, ఏపీడీ అసిస్టెంట్ మనోహర్,టిఏలు సాయినాథ రెడ్డి, లక్ష్మీకర రెడ్డి,ఆంజనేయులు,ఈశ్వర రెడ్డి,జయరామ్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# ధర్మవరంలో హాకీ టర్ఫ్ మంజూరు

-స్థల పరిశీలన లో హరీష్ బాబు
-మంత్రి సత్య కుమార్ యాదవ్ కృషివల్లే హాకీ టర్ఫ్



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ధర్మవరానికి హాకీ టర్ఫ్ మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా హాకీ టర్ఫ్ ను ఏర్పాటు చేయనున్నట్లు ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు, డిప్యూటీ తహసిల్దార్ సురేష్, హాకీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాశ్ మరియు ఇతర అధికారులతో కలిసి హరీష్ బాబు ధర్మవరం పట్టణ పరిధిలోని ఎర్రగుంట్ల, పోతుకుంట కాలనీ, తారకరామాపురం, వంటి మూడు ప్రాధాన్యత గల ప్రాంతాల్లో స్థల పరిశీలన చేపట్టారు. ఇందులో ఏదో ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసి హాకీ క్రీడాకారులకు అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ మంత్రి సత్య కుమార్ యాదవ్ దూరదృష్టితో మరియు క్రీడల అభివృద్ధిపై ఉన్న నిబద్ధతతో, మన ప్రాంతంలో హాకీ వంటి ప్రాచీన మరియు ప్రతిష్ఠాత్మక క్రీడకు కొత్త ఊపునిచ్చే విధంగా ఈ టర్ఫ్ నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, సర్వేర్, అధికారులు, మంత్రి కార్యాలయ సిబ్బంది, హాకీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాశ్, అరవింద్ గౌడ్, బి. గౌరీ ప్రసాద్, సీనియర్ కోచ్ హస్సేన్, బిల్లే శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ధర్మవరం నియోజకవర్గ మినీ మహానాడు

-ముఖ్య అతిథులుగా బీకే, శ్రీరామ్, నాగేంద్ర ప్రసాద్






**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గ మినీ మహానాడు పట్టణంలోని మారుతి రాఘవేంద్ర స్వామి కళ్యాణ మంటపమునందు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ నాగేంద్రప్రసాద్, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ మినీ మహానాడుకు నియోజకవర్గంలోని ధర్మవరం ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ కు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు తెలుగు యువత, రైతు సంఘం ,మహిళా సంఘం, ఎన్బికె, ఎన్టీఆర్, సర్పంచులు ఎంపీటీసీలు, తదితరులు భారీగా తరలివచ్చి మినీ మహానాడు ను విజయవంతం చేయాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. మినీ మహానాడు సందర్భంగా ధర్మవరం పట్టణం ఫ్లెక్సీలతో నిండిపోయింది. పట్టణ వ్యాప్తంగా ఎక్కడ చూసి పసుపు తోరణాలతో పలువుని ఆకట్టుకునేలా చేస్తోంది. టిడిపి నాయకులు చందా రాఘవ, బొట్టు కృష్ణ, జింకల రాజన్న, పూజ మొబైల్ సాయి, వీరన్న, లింగప్ప తదితరులు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

# ఆర్డిఓ కుమ్మక్కు రాజకీయాలు మానుకోవాలి

-ధనికులు, అనర్హులకు భూపట్టాల్లో అగ్ర తాంబూలం
-మూడవ రోజు దీక్షలో సిపి నాయకులు గజం




**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం ఆర్డీవో కుమ్మక్కు రాజకీయాలు చేస్తూ ధనికులు భూపట్టాల్లో పూర్తిగా సహకరిస్తూ అర్హులకు అన్యాయం చేస్తున్నారని సిపిఐ నాయకులు ధ్వజమెత్తారు. 650-2 సర్వే నెంబర్ లో అనర్హులను తొలగించి, అర్హులైన ప్లంబర్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులకు న్యాయం చేయాలని కోరు తూ చేపట్టిన నిరాహార దీక్షలు గురువారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవి మాట్లాడుతూ 650-2 సర్వే నెంబర్ లో ఆర్డీవో కార్మికుల సమస్యల పైన విచారణ పేరుతో కాలయాపున చేస్తున్నారే తప్ప ఎటువంటి విచారణ చేపట్టకుండా కార్మికులను మభ్యపెట్టి వారి పొట్ట కొట్టే విధంగా అవలంబిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అనర్హులైన వారి దొంగ పట్టాలను రద్దుచేసి అర్హులైన కార్మికుల ఎవరైతే ఉన్నారో వారికి వెంటనే ఇళ్ల పట్టాలు ఇప్పించాలని ఆర్డీవో నికోరారు . లేకపోతే భవిష్యత్తులో కార్మికులకు న్యాయం జరగకపోతే రెవెన్యూ అధికారులు ను రోడ్డు మీదకు తీసుకొచ్చే విధంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో %ూ×ుఖజ%, నాయకులు ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, తాజుద్దీన్, రామకృష్ణ, రామసుబ్బయ్య, సురేంద్ర, నాగేంద్ర,చిన్న,జనార్ధన్, ఆదినారాయణ, శ్రీనివాసులు,మహిళా సమైక్య నాయకురాలు, లలితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్ల మండల వైసీపీ కన్వీనర్‌గా పగడాల వెంకటేష్

**గోరంట్ల, మేజర్ న్యూస్** : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గోరంట్ల మండల కన్వీనర్ గా పగడాల వెంకటేష్ ను ఏకగ్రీవంగా నియమిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందినట్లు తెలిపారు. అలాగే తన ఎంపికకు రాష్ట్ర మాజీ మంత్రి, వైసీపీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు మరియు పెనుకొండ నియోజకవర్గం ఇన్ చార్జ్ ఉషశ్రీచరణ్ కృషితోనే తనకు అవకాశం వచ్చిందని, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గోరంట్ల మండల కన్వీనర్ గా పగడాల వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమింపబడిన నూతన మండల కన్వీనర్ పగడాల వెంకటేష్ కి వైసీపీ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## ప్లంబర్స్ పట్ల అధికారుల నిర్లక్ష్యం తగదు

-రెండవ రోజు కొనసాగుతున్న రిలేదీక్షలు.




**ధర్మవరం మేజర్ న్యూస్:** 650-2లో అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని ప్లంబర్లు, కార్మికసంఘం, ఏఐటీయూసీ నాయకులు రెండవ రోజు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. సీపీఐ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మధు... గత రెండు నెలలుగా పట్టణంలోని 650-2లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని వీటిని విచారణ చేపట్టాలని ఉద్యమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తుదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జింకా చలపతి, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటిసియు కార్మిక సంఘం కార్మిక సంఘం నాయకులు ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్ మరియు ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటరమణ, తాజుద్దీన్, సురేంద్ర, మసూద్, చిన్న, నాగేంద్ర, శ్రీనివాసులు, మహిళా సమాఖ్యన నాయకురాలు లలితమ్మ, లింగమ్మ, వీరమ్మలు పాల్గొన్నారు.

## మొదటి సెమిస్టర్ ఫలితాలలో పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ ప్రకటించిన మొదటి సెమిస్టర్ ఫలితాలలో స్థానిక ఎల్. పి. సర్కిల్ లోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....... బి బి ఏ గ్రూపు నందు బి. అపర్ణ:-90 శాతము, కె.షబానా:-88.5 శాతము, జె.అమృత వర్షిణి :-87.5 శాతము, అదేవిధంగా బీకాం గ్రూపు నందు ఎస్. సహనార :-88 శాతము, పి. జ్యోతి :-86 శాతము, డి. కుసుమ :-86 శాతము,%ూ%. అమ్రిన్ :-85 శాతము, ఎస్. హాజీరా బాను :-83 శాతము, తదుపరి బీఎస్సీ గ్రూపు నందు టీ. లక్ష్మీ ప్రసన్న:- 83 శాతము, టీ. జీవిత :-82 శాతము, జి. మేఘన సాయి ప్రణతి:-81 శాతము తో యూనివర్సిటీ టాపర్స్ గా నిలిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, కరెస్పాండెంట్ సాయి, డైరెక్టర్ జగదీశ్ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు

## వైభవంగా హనుమాన్ జయంతి మహోత్సవం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో వెలసిన బైల ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని భక్తాదులకు అన్నదాన ఏర్పాటు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, సాయంత్రం హనుమాన్ శోభాయాత్ర, పురవీధుల గుండా ద్విచక్ర వాహనాలకు వీధులలో హిందూ సోదరులతో పాటు హిందూ మహిళలు కూడా పెద్ద ఎత్తున హాజరు కావడం విశేషం సోమందేపల్లి పట్టణమంతా కాషాయ మాయమం కావడం పురవీధులు అంతా భక్తాదులతో కిటకిటలాడడం, జైశ్రీరామ్ అనే నినాదం ముక్తకంఠం కావడం ఒక పండగ వాతావరణం పెద్ద ఎత్తున జరిగిందని పలువురు అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం బయల ఆంజనేయ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించడం భక్తాదులందరూ వారికి కృతజ్ఞతలను అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తాదులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తును ఏర్పాటు చేశారు.



## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా దళిత, ఉద్యోగ సంఘాల నాయకులు

అనంతపురం రూరల్ మేజర్: రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన కేవిస్ జవహర్ బాబును గురువారం తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలోని ఆయన నివాసంలో అనంతపురం జిల్లాకు చెందిన దళిత కుల, ఉద్యోగ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో దళిత ప్రజల సమస్యలు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్.రామచంద్ర , జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరిమెట్ల ఎల్లన్న , ఎస్సీ ఎ,స్టీ హెచ్ఎం, ఎంఈఓ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ .గురు ప్రసాద్ ,రాష్ట్ర కార్యదర్శి ఎస్ . ఓబుళపతి, మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నగేష్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా.. వ్యక్తికి గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని కనగానపల్లి మండలం తగరకుంట గ్రామ సమీపంలోని కేకే తండా గ్రామానికి చెందిన గోవిందు నాయక్ అనే ఉపాధి హామీ కూలీకి గాయాలయ్యాయి. ఉదయం ఉపాధి హామీ కూలీ పనులకు వెళ్లేందుకు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ద్విచక్ర వాహనం ఒక్కసారిగా అదుపు తప్పి బోల్తా పడటంత ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతనిని 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని బళ్లారి బైపాస్ రోడ్డులో ఉన్న తపోవనం సర్కిల్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో నగరంలోని నాలుగవ రోడ్డుకు చెందిన చాకలి మురళీకృష్ణ (34) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. తీవ్ర గాయాల పాలైన అతనిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. నగర శివారులోని బళ్లారి బైపాస్ రోడ్డులో వివాహానికి హాజరై తిరిగి ఇంటికి వస్తున్న నేపథ్యంలో గుర్తు తెలియని వాహనం ఇతను ప్రయాణించే ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్ర గాయాల పాలైన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా గురువారం ఉదయం మృతి చెందినట్లు వైద్యుల నిర్ధారించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం కేంద్రంలో ఒక వ్యక్తి జాతీయ రహదారి పక్కన చెట్టుకు ఉరివేసుకొనీ చనిపోయాడు . చిన్నపల్లి గ్రామానికి చెందిన సుబ్బరాయప్ప (49) అనారోగ్యంతో చాలా రోజుల నుంచి బాధపడుతూ గురువారం మృతదేహమై చెట్టుకు వేలాడుతూ కనిపించారు స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని చిన్నపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు వెంటనే బంధువులకు సమాచారం అందజేశారు . మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. భార్య చౌడమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు.

## గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప

మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని చందకచర్ల గ్రామ పంచాయతీ లో నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి వాళ్ల అన్న కొడుకు హరీష్ నూతన గృహప్రవేశ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలకప్ప, వైఎస్ఆర్సిపి నాయకులు హాజరయ్యారు.తమ ఆహ్వానం మన్నించి ఈ శుభ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు హరీష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, మండల కన్వీనర్ రామిరెడ్డి, మాజీ ఒక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు గౌడ్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు నరసింహ, పబ్లిక్ సిటీ వింగ్ అధ్యక్షులు సికిందర్, గుడిబండ



మండలం సర్పంచ్ అశ్వత్త, నాయకులు టీడీపల్లి రంగనాథ్,వసీం బేగ్, జేబీవుల్ల, లక్ష్మీనారాయణ,స్థానిక నాయకులు బూత్ కన్వీనర్ దివాకర్, తిమ్మారెడ్డి, రవి, ఒకటవ వార్డ్ మెంబర్ మంజునాథ్, రెండవ వార్డ్ మెంబర్ రమేష్, సుల్తాన్, మంజు, శ్రీనివాసులు, సుధాకర్, గిరి, విజయ్,, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి మూలవిరాట్‌కు పాలాభిషేకం..

నల్లమాడ, మేజర్ న్యూస్: హనుమాన్ జయంతిని పురస్కరించు కొని గురువారం మండలంలోని పెద్దకోట్ల పల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించి, అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో గడపాలని, రాష్ట్ర ప్రజల అభివృద్ధికి మరింత గా కృషి చేయాలని, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి శాసనసభ్యుడు పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధికి కృషి చేస్తారని, వారికి కూడా ఆంజనేయ స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని ప్రార్ధించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుట్టి నాగభూషణం నాయుడు, కోట్ల మంజు రెడ్డి,



అరవింద్ బాబు, భయారెడ్డి, మాజీ సింగల్ విండో డైరెక్టర్ నరసింహులు, బాలిరెడ్డి, అంజనమ్మ, పూల రామయ్య, డీలర్ శివారెడ్డి ,రవీంద్ర నాయక్, అభి, నరసింహులు, రవికుమార్, చంద్ర, లక్ష్మీనారాయణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## చందకచర్లలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**- హాజరైన మాజీ ఎమ్మెల్సీగుండుమల తిప్పేస్వామి.**



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చెందకచెర్ల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం ఆలయ అధికారులు, గ్రామస్తుల ఆధ్వర్యం లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. తొలుతగా ఆయన కు ఆలయ అధికారులు, స్థానిక తెదేపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన అర్చకులచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలను అర్చకులు గుండుమల తిప్పే స్వామికి అందజేశారు. అనంతరం స్వామివారి రథోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ అంజి, నరసింహారెడ్డి, కిష్టప్ప, అశ్వ తప్ప, తిమ్మరాజు, తిమ్మప్ప, నాయకులు, భక్తాధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల పరిధిలోని రేకులకుంట గ్రామం లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువ జామున స్వామి వారిని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుండేవారు. అయితే ఈ ఏడాది హనుమాన్ జయంతి వేడుకలకు చెక్కా రమణమూర్తి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకుల నాగభూషణం, రామాంజి, నరసింహ, సాయి, రుషింగులు, పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు చేపట్టాలి

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై వెంటనే విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని జీవి హెచ్ పి ఎస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే పుస్తకాలు యూనిఫామ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి వేలాది రూపాయలు వసూలుకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 2009 విద్య హక్కు చట్టం ప్రకారం ఏ విద్యా సంస్థ కూడా పుస్తకాలు యూనిఫాం విక్రయించకూడదు అని ఉన్నప్పటికీ, నిబంధనలు తుంగలోకి వారు వివరిస్తున్నారని పేర్కొ న్నారు. అలాంటి విద్యా సంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణం స్పందించి సీజ్ చేయాలన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ని కలిసిన ఆర్ఈఎఫ్ అధ్యక్షులు రామచంద్ర

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన కేఎస్ జవహర్ గారిని అనంతపురం జిల్లాకు చెందిన నాయకులు తూర్పు.గోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి షెడ్యూల్ కులాలు,షెడ్యూల్ కులాల ఉద్యోగస్తుల సమస్యలపై చర్చించి మెమొరాండం సమర్పించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఏ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్.రామచంద్ర , అనంతపురం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరిమెట్ల ఎల్లన్న , ఎస్సీ ఎస్టీ హెచ్ఎంస్ అండ్ ఎంఈఓ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ .గురు ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఎస్ . ఓబుళపతి, మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నగేష్ పాల్గొన్నారు.





## ఎర్రదొడ్డి పంచాయతీ టిడిపి గ్రామ కమిటీ ఎన్నిక

కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలంలోని ఎర్రదొడ్డి గ్రామ టిడిపి కదిరి మండల కన్వీనర్ చెన్నకేశవులు, మాజీ సర్పంచ్ నంగి కుపేంద్ర రెడ్డి గ్రామ కమిటీని ఎంపిక చేశారు. గ్రామ కమిటీ లో అధ్యక్షులు గా పి. నాగభూషణ రాజు, ఉపాధ్యక్షులుగా దేరంగుల జయరాం, ప్రధాన కార్యదర్శి గా పచ్చా ర్ల శ్రీనాథ్, కోశాధికారిగా సభావత్ ఓంకార్ నాయక్, కార్యనిర్వహక కార్యదర్శులుగా యం.శంకర, యం శ్రీనివాసులు,కే. ఈశ్వరయ్య, కార్యదర్శులుగా జె. రంగ్లా నాయక్, టి జయరాం, పఠాన్ అల్లాబక్షు లు ఎన్నిక కావడం జరిగింది. ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులు మండల కన్వీనర్ చెన్నకేశవులు, కుపేంద్ర రెడ్డి లకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో భూత్ ఇంచార్జి లు మూలింటి అంజి,ఈశ్వర్ నాయక్, తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు మచ్చా రామ చంద్ర, పఠాన్ ఫరూక్, నర్సిరెడ్డి, రామకృష్ణ నాయక్ ,మహేంద్ర నాయక్, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బైకు ప్రమాదంలో వ్యక్తి మృతి



తాడిపత్రి మేజర్ న్యూస్ : బైకు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని చుక్కలూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాలు మేరకు శేఖర్(40) అనే వ్యక్తి ఆదివారం 18న చుక్కలూరు గ్రామంలో నడుచుకుంటూ వెళ్తుండగా తాడిపత్రి వైపు నుండి వస్తున్న బైక్ ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మరణించినట్లు రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు .ఇతనికి ఒక కుమార్తె , భార్య ప్రమీలమ్మ ఉన్నారు. కర్నూలు జిల్లా బెలుం గ్రామం నుండి జీవనోపాధి కోసం చుక్కలూరు గ్రామంలో స్థిరపడ్డాడు.

## వాహనాలు తనిఖీ



తాడిపత్రి మండల పరిధిలోని హుసేనాపురం గ్రామం పరిధిలో రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి గురువారం వాహనాల తనిఖీలు చేపట్టారు. తనిఖీలో భాగంగా వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే నిబంధనలు పాటించని వాహనదారులు కు ఎం.వీ.ఐ చలానా విధించినట్లు సీఐ. శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

## ఆసుపత్రి వద్ద అన్నప్రసాద వితరణ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు సెట్టూరు మండలం చింతర్లపల్లి వాస్తవ్యులు నాగరాజు సతీమణి వసంతమ్మ వారి పెళ్లి రోజు సందర్భంగావారి సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం చేయడానికి సహకరించారన్నారు. వారి కుమార్తె సుకన్య చేతుల మీదగా అన్నప్రసాద కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం, మనోజ్ కుమార్, నబిరసూల్, ఓబుళపతి రవికుమార్, శివయ్య, లక్ష్మీనారాయణ, మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..

### ముఖ్యఅతిథిగా హాజరైన రాయలసీమ బలిజ మహా సంఘం యువజన అధ్యక్షులు తొండపునాటి రమేష్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నీలం థియేటర్ సమీపంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాదిలాగే ప్రత్యేకంగా విగ్రహం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు గురు ప్రసాద్, శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రాయలసీమ బలిజ మహా సంఘం యువజన జిల్లా అధ్యక్షులు తొండపునాటి రమేష్ రాయల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 2000 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో సుదర్శన్, మధు, వినోద్, రేవంత్, రుషివర్ధన్, వినయ్, సాయి, మోహన్, నంద పాల్గొన్నారు.

# జిల్లా కౌలు రైతు సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలి

### ఏపీ కౌలు రైతు సంఘం డిమాండ్




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా కౌలు రైతు సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వం వారిని ఆదుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు, జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధి కృష్ణమూర్తి, రైతు సంఘం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో కౌలు రైతు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి అధ్యక్షత వహించగా, రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం గ్రామ సభల ద్వారా కౌలు రైతులను గుర్తించి, అన్నదాత సుఖీభవ సాయాన్ని వారి ఖాతాలకు జమ చేయాలని కోరారు.కౌలు రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వచ్చే నెల జూన్ 5వ తేదీ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల తహసిల్దార్ కార్యాలయాల వద్ద, అదేవిధంగా జూన్ 16వ తేదీ విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు గుర్తు చేశారు. కౌలు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు పెద్ద ముష్టూర్ వెంకటేశులు, మోపిడి గ్రామ సర్పంచ్ సిద్ధార్థ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విరుపాక్షి, నాయకులు సీనప్ప, మురళి, రవి, సురేష్, నారాయణస్వామి, రామాంజనేయులు, తిమ్మప్ప, పెద్ద ఎత్తున కౌలు రైతులు పాల్గొన్నారు.

# చెరువు భూములను పరిరక్షించండి

### - పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వండి - అఖిలభారత రైతు కూలీ సంఘం డిమాండ్



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామ చెరువు భూమిని దురాక్రమనుల నుండి కాపాడి ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని, అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలన్నారు. పక్కా గృహాలు నిర్మించాలని, అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా కమిటీ డిమాండ్ చేసారు. జిల్లా కోశాధికారి రాయుడు మాట్లాడుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ నాయకత్వంలో శోత్రియం భూముల పరిశీలన కమిటీ అనే కమిటీని ఏర్పాటు చేసి ఈ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పర్యటించి పరిశీలించిన అనంతరం ఉమ్మడి అనంతపురం జిల్లాలో శోత్రియం భూములు లక్ష ఎకరాల వరకు ఉన్నదని ఇందులో భాగంగానే కూడేరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో 2000 ఎకరాల శోత్రియం భూమి ఉన్నదని తేలడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కామ్రేడ్ సంజప్ప, అఖిల భారత రైతు కూలి సంఘం కూడేరు మండల అధ్యక్షులు, కామ్రేడ్ కలగళ్ల శ్రీనివాసులు, అఖిల భారత రైతు కూలీ సంఘం కూడేరు మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ రాజేష్, అరుణోదయ సాంస్కృతిక సమైక్య కూడేరు మండల కార్యదర్శి వీరితో పాటు వివిధ గ్రామాల నుంచి వందమంది పాల్గొన్నారు.

## బదిలీలు - సీనియార్టీ - అసంబద్ధ సమస్యలను పరిష్కారించాలి..

### - యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు 2025 కు సంబంధించిన సీనియార్టీ, రీస్ట్రక్షర్‌లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలని కోరుతూ యుటిఎఫ్ నాయకులు డిఇఓ ప్రసాద్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేట్-2 ప్రధానోపాధ్యాయుల (ఎంఈఓ 1 మరియు ఎంఈఓ 2 )మేనేజ్మెంట్ల వారిగా (జడ్పీ/ గవర్నమెంట్/ మున్సిపల్) అడక్విసీ ప్రకటించిన తర్వాత గ్రేట్-2 ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్లను జరపాలని, అదేవిధంగా సీనియార్టీ జాబితాలోని అసంబద్ధాలను తొలగించాలని, పాఠశాల సహాయకుల ప్రమోషన్ల నందు అన్ని కేటగిరీలలో సబ్జెక్టులలో ను, మేనేజర్ మేనేజ్మెంట్ల వారిగా అడక్విసీ ప్రకటించిన తర్వాత సీనియారిటీ జాబితాలోని అసంబద్ధాలను తొలగించి ప్రమోషన్స్ ను ఇవ్వాలని, ఉమ్మడి అనంతపురం జిల్లాలో రీస్ట్రక్షర్ జరిగిన తర్వాత కేటగిరీల వారీగా మేనేజ్మెంట్ల వారిగా పాఠశాలలకు కేటాయించిన పోస్టుల వివరాలను అధికారికంగా విడుదల చేయాలని, ఉమ్మడి జిల్లా లో క్లియర్ వేకెన్సీ, 8 సంవత్సరాల వేకెన్సీ, రీస్ట్రక్షర్ వేకెన్సీ వివరాలను కేటగిరీల వారిగా మరియు మేనేజ్మెంట్ల వారిగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య జిల్లా కార్యదర్శులు ప్రమీల సుబ్బరాయుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ సీనియర్ నాయకులు నాగేంద్ర కోటేశ్వరప్ప వివిధ మండలాల నాయకులు వెంకటేశ్వర నాయుడు, జాకీర్ హుస్సేన్, రమేష్, రామాంజనేయులు, అనిల్, శివరుద్రప్ప, హేంద్రీ, ఓబులపతి, చితంబరరెడ్డి, వరలక్ష్మి, ప్రసన్న రాణి, సరస్వతి, సుధా, ఈశ్వరరెడ్డి, సురేంద్ర, రామంజి లాలెప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ

ధర్మవరం మేజర్ న్యూస్: బిజెపి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర గురువారం అత్యంత భక్తి శ్రద్దల మధ్య నిర్వహించారు. పవిత్ర హనుమాన్ జయంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కార్యాలయం వద్ద నుండి ఆంజనేయస్వామి ఆలయం దాకా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భక్తిశ్రద్ధలతో ర్యాలీగా పాల్గొన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పట్టణ వ్యాప్తంగా ఆంజనేయుని జయజయకారాలతో మార్మోగింది. ర్యాలీ సందర్భంగా జాతీయ జెండాలతో పాటు భగవద్ధ్వజాలు, సంగీత బృందాలు, ధ్వజపత్రాలతో శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణ కలిగించాయి. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ హనుమంతుడు భక్తి, శక్తి, నిస్వార్థ సేవకు ప్రతీక అన్నారు. అటువంటి ఆదర్శాలను పాటిస్తూ ధర్మవరం ప్రజల కోసం మనం పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసం, అనుసరణతో ధర్మవరం పట్టణాన్ని సాంస్కృతికంగా, అభివృద్ధి పరంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు, పోలీసు శాఖకు, ప్రజలకు బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శోభాయాత్రలో బీజేపీ పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేష్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాసులు, గిరిరాజ్ నగేష్, జింక రామాంజనేయులు, పోతుకుంట రాజు, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, యువమోర్చా సభ్యులు, మహిళా మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.



# అధికారులు పద్ధతి మార్చుకోవాలి

**- అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు - రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై మండి పడ్డ ఎమ్మెల్యే**

**- ఏళ్లు గడుస్తున్న రైతులకు ట్రాన్స్ఫార్మర్లు ఇవ్వరా? అంటూ ప్రశ్నించిన ఎమ్మెల్యే - అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని ప్రభుత్వ హయాంలో గట్లు వద్ద నున్న జగనన్న లేఔట్ లో కొందరు పట్టాలు అమ్ముకోవడం, కొందరు బిల్లులు తీసుకొని ఇళ్లు నిర్మించుకోక పోవడం జరిగిందని, గతం లోనే విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రెవెన్యూ అధికారులకు ఆదేశించడం జరిగింది. గురువారం పట్టణం లోని మున్సిపల్, రెవెన్యూ విద్యుత్ శాఖ, ఇతర శాఖల అధికారులతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. మొదటగా జగనన్న లేఔట్ ల పై ఎమ్మెల్యే మాట్లాడుతూ అవినీతికి పాల్పడిన వారి వివరాలను వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. లేని పక్షంలో రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా రైతులు భూ సమస్యలపై ఫిర్యాదులు చేస్తున్నా అధికారులు ఎందుకు పరిష్కరించలేదంటూ రెవెన్యూ అధికారులపై ఎమ్మెల్యే మండి పడ్డారు. ఆపై తాసిల్దార్, రెవెన్యూ అధికారులను తీవ్రంగా మందలించారు. గ్రామాల్లో ని రైతుల భూ సమస్యలకు సర్వేయర్లు, వీఆర్వోలు ద్వారానే వస్తున్నాయని వారిని తీవ్రంగా ఎమ్మెల్యే హెచ్చరించారు. గ్రామాల్లోని రైతులు బోర్లు వేసి విద్యుత్ కనెక్షన్ కోసం ఏళ్ళు తరబడి ఎదురుచూస్తున్నారని ఎందుకు విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయడం లేదంటూ విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రశ్నించారు. మీ



పనితీరు మార్చుకొని రైతులకు విద్యుత్ కనెక్షన్లు వెంటనే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మీపై చర్యలు ఉంటాయంటూ విద్యుత్ శాఖ ఏఈ లను హెచ్చరించారు. రాజకీయ నాయకులు మాటలు విని తప్పుడు పనులకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు. రాజకీయ నాయకుల అవినీతికి, దొంగ సొమ్ముకు అధికారులు బానిస కావద్దని సూచించారు. మా పార్టీ నాయకులు వచ్చినా కూడా సక్రమం అయితేనే పనులు చేయండి లేకపోతే నిర్మొహమాటంగా పనులు చేయమని చెప్పాలన్నారు. కదిరి మున్సిపాలిటీ డి ఈ, ఏఈలు సమావేశానికి హాజరు కాకపోవడంపై ఎందుకు సమావేశానికి రాలేదంటూ మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ను ప్రశ్నించారు. మున్సిపాలిటీలో వి ఎల్టి ల కోసం పట్టణ వాసులను తిప్పుకుంటున్నట్లు తనకు ఫిర్యాదులు వస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధికారులు మేము ఏం చేసినా చెల్లుబాటు అవుతుంది అన్న తీరిలో వ్యవహరిస్తున్నారని ఇలాగే వ్యవహరిస్తే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మీరు పద్ధతి మార్చుకొని సక్రమంగా విధులు నిర్వహించాలని పేర్కొ న్నారు. అలాగే పట్టణంలోని లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి సమీపాన ఉన్న మున్సిపల్ హై స్కూల్ పాత భవనం పడగొట్టి, అందులో పార్కింగ్ ఏర్పాటు చేసేలా చూడాలని, తద్వారా ట్రాఫిక్ సమస్య అయినా తీరుతుందని మున్సిపల్ చైర్మన్, రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. తనకు కూడా అక్కడ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి వచ్చే భక్తుల కోసం మంచి చేయాలన్న ఆలోచన ఉందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే మున్సిపాలిటీ లోని కొంతమంది కాంట్రాక్ట్ ఉద్యోగులు పని చేస్తున్నారని, ఇష్టానుసారంగా బయట తిరుగుతున్నారని తన దృష్టికి వచ్చిందని, రాజకీయ నాయకులు చెప్పారని అటెండెన్స్ వేసి జీతాలు ఇవ్వద్దన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని, నాయకులు చెప్పారని, సిఫార్సు లేఖల తో అవినీతికి పాల్పడితే అధికార పై చర్యలు ఉంటాయన్నారు. సమావేశంలో ఆర్డీవో వి వి ఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.